
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 30, జూలై 2025 | 16 పేజీలు




# రూ. 15 కోట్ల అభివృద్ధి పనులలో అంత మాయ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అభివృద్ధి పనుల్లో అవకతవకలతో పాటు, టెండర్ ప్రక్రియలు ఏకపక్ష నిర్ణయాలు చేపట్టడంతో అధికారుల పై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల మున్సిపాలిటీలో గల టి.యు.ఎఫ్.ఐ.డి.సి 3 నిర్మాణ పనుల అమలు విధి విధానాలు పాటించకుండ కాంట్రాక్టర్ పనులు చేపట్ట బడటం ఎంత వరకు సమంజ సమని స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్లకే అవకాశాలు కల్పిస్తూ చిన్న కాంట్రాక్టర్ల నిరక్ష్యం చేయడం, ఏకపక్ష నిర్ణయాలు సరికాదని అధికారులపై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- అభివృద్ధి పనుల్లో అవకతవకలు
- ఏకపక్ష టెండర్ ప్రక్రియ
- స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్‌కే దక్కిన పనులు
- చిన్న కాంట్రాక్టర్‌ల ఆశలు నిరాశే
- అధికారుల నిర్ణయాలపై పలువురు ఆగ్రహం
- అభివృద్ధి పనుల్లోనూ నాణ్యత లోపాలు
- టెండర్ ప్రక్రియలో లోపాలపై పలువురు ఆగ్రహం
- టెండర్ రద్దు చేయాలని పలువురు డిమాండ్

2 లో..

## నిఘా నేత్రాలకు.. అంధత్వం..!



- మండలంలో పనిచేయని సిసి కెమెరాలు..
- పెరుగుతున్న నేరాలు, దొంగతనాలు..
- పోలీసులకు సవాలుగా మారిన కేసుల చేదన..
- సీసీ కెమెరాలను పట్టించుకోని అధికారుల వైనం

2 లో..

బీర్ పూర్ ప్రభాత వార్త : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అంటారు.కానీ ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడం లేదు. మండలం లోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందులో ప్రజలు భాగస్వామ్యం ఉండాలని పోలీస్ అధికారులు గ్రామాల్లో గ్రామసభల సమావేశాల ద్వారా గతంలో ప్రోత్స హించారు. నేరాల నియంత్రణ అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ కెమెరాలు దోహదపడతాయి. బీర్ పూర్ మండలంలో 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీలలో పెద్ద గ్రామ పంచాయతీలు తక్కువ సంఖ్యలో చిన్న పంచాయతీలు ఆమ్లెట్ గ్రామాలు ఎక్కువ ఉన్నాయి.



2వ పేజీలో...

## రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుంది..

**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు.. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి మండలాల్లోని భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహించిన కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు.

## విజిబుల్ పోలీసింగ్ బలోపేతం చేయాలి..



8వ పేజీలో...

నేర సమీక్ష సమావేశం లో సీపీ గౌష్ ఆలం

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి.. సంరక్షించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవ కార్యక్రమం**

**మొక్కలు నాటిన ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



16వ పేజీలో...

వేములవాడ రూరల్ ప్రభాతవార్త వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## నిఘా నేత్రాలకు .... అంధత్వం....!

**మండలంలో పనిచేయని సిసి కెమెరాలు..**

**పెరుగుతున్న నేరాలు, దొంగతనాలు..**

**పోలీసులకు సవాలుగా మారిన కేసుల ఛేదన..**

**సీసీ కెమెరాలను పట్టించుకోని అధికారుల వైనం**

**బీర్ పూర్ ప్రభాత వార్త :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అంటారు.కానీ ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడం లేదు. మండలం లోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందులో ప్రజలు భాగస్వామ్యం ఉండాలని పోలీస్ అధికారులు గ్రామాల్లో గ్రామసభల సమావేశాల ద్వారా గతంలో ప్రోత్సహించారు. నేరాల నియంత్రణ అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ కెమెరాలు దోహదపడతా యి. బీర్ పూర్ మండలంలో 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీలలో పెద్ద గ్రామ పంచాయతీలు తక్కువ సంఖ్యలో చిన్న పంచాయతీలు ఆమ్లెట్ గ్రామాలు ఎక్కువ ఉన్నాయి.

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామాలు..**

మండలంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గతంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ కెమెరాలన్నీ కొద్ది రోజులు మాత్రమే సక్రమంగా పనిచేసాయి. వీటి నిర్వహణపై అధికారులు శ్రద్ధ చూసుకోక పోవడంతో సీసీ కెమెరాలు ఒక్కొక్కటిగా మూలకు పడ్డాయి. కొన్ని కెమెరాలు నేల చూపులు చూస్తున్నాయి. కొన్ని కెమెరాలు వైర్లు తెగిపోయి పడ్డాయి. మండల కేంద్రంలోని ముఖ్యమైన చౌరస్తాలో కెమెరాలు పనిచేయక చాలా రోజులవుతున్నాయి. మండల కేంద్రంతో పాటు తుంగూరు, కొల్వాయి, రేకులపల్లి, కమ్మనూరు, తాళ్ల ధర్మారం, మంగేళ, కండ్లపల్లి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన మంగేల గ్రామంలో తప్ప , రేకులపల్లి గ్రామంలో రెండు కెమెరాలు పనిచేసే స్థితిలో ఉన్నాయని తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో తప్ప అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేసిన దాఖలు కనబడటం లేదు. అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు వైర్యులు తెగిపోయి నేల చూపులు చూస్తూ, నిద్రావస్థలో మరమత్తులకి నోచుకోకుండా ఉన్నాయి. దాదాపు రెండు సంవత్సరాల నుండి అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు మరమ్మత్తులకు నోచుకోవడం లేదు అని ప్రజలు వాపోతున్నారు. బీర్ పూర్ మండలం నుండి ఆదిలాబాద్ జిల్లాకు రాకపోకలు నిత్యం సాగడం నిత్యం రాత్రి వేళల్లో సైతం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం జరుగుతుంది. ఆదిలాబాద్ నుండి బీర్పూర్ మండలం మీదుగా గతంలో మత్తు పదార్థాలను అక్రమ రవాణా చేయగా బట్టపెల్లిలో పట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా రాత్రి వేళల్లో ప్రకృతి వనరులను దొంగతనంగా అక్రమ సరఫరా చేసే వారి ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. ఇవే కాకుండా మండలంలో మత్తు పదార్థాలకు బానిసవుతున్న యువత, గతంలో మత్తు పదార్థాలతో పట్టుబడిన సంఘటనలు, నేరాలు, మండలంలో గతంలో బీర్పూర్ గ్రామంలో దొంగలు బీభత్సం మళ్లీ రెండు గ్రామాలలో తల ధర్మారం, రేకులపల్లి గ్రామాలలో జరిగిన దొంగతనలు జరిగాయి. నేరాలు జరిగిన తర్వాత గుర్తించడంలో సీసీ కెమెరాలు పాత్ర ముఖ్యమైనది. ఎలాంటి నేరాలు జరగకుండా అదుపు చేయడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైనదని చెప్పొచ్చు. అలాంటి సీసీ కెమెరాలు అన్ని నిద్రవస్తాలో పనిచేయకుండాపోవడంలో అధికారుల నిర్లక్ష్యం కండ్లకు కట్టొచ్చినట్టు కనిపిస్తుందని ప్రజలు వాపోతున్నారు.

**గతంలో దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు..**

అన్ని గ్రామాలలో పల్లెల్లో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్ర తినిధులు దాతల సహకారంతో గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ వాటి మరమ్మత్తుల నిర్వహణ కోసం గ్రామపంచాయతీలో ప్రత్యేక నిధు లు లేకపో వడంతో నిరుపయోగంగా నేలచూపులు చూస్తున్నా యి. గ్రామ పంచా యతీలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత సీసీ కెమెరాల ఊసు పట్టించుకునే వారే లేరు. బీర్పూర్ మండల కేంద్రంలో మండల కేంద్రంలో ముఖ్యమైన సెంటర్లలో కూడలిలలో గతంలో 4 సీసీ కెమెరాలు ఉండే వని ఇప్పుడు అవి పూర్తిగా పాడైపోయి పనిచేయని స్థితిలో ఉన్నాయని తెలిపారు.

**పనిచేయని సిసి కెమెరాలు మరమ్మత్తులు చేపించే వారెవరు.**

మండలంలో నీ అన్ని గ్రామాలలో కలుపుకొని మొత్తంగా 60 కి పైన కెమెరా లు ఉన్నాయి. వీటి నిర్వహణ సక్రమంగా చేస్తే పనిచేయని సిసి కెమెరాలు పూర్తి మరమ్మత్తులు చేపిస్తే మండలంలో ఎటువంటి ఆవాంఛనీయ సంఘట నలు జరగకుండా సహకారిగా ఉంటాయని ప్రజలు తెలుపుతున్నారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం శాంతి భద్రతలను కాపాడటంలో సీసీ కెమెరాల పాత్ర ముఖ్యమైనదని భావించి మండలంలో శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగూరు గ్రామంలో దాదాపు పెద్ద మొత్తంలో ఖర్చు చెసి గ్రామ రక్షణ కోసం నలువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి నిర్వహణ సొంతంగా చేసేవారు. అంత ఖర్చు చేసి నిత్యం కెమెరాల భద్రతపై శ్రద్ధ చూపిస్తున్నని రోజులు సరిగ్గా పని చేశాయని, ఎప్పుడైతే వారి వద్ద నుండి అధికారులు తీసుకున్నారో అప్పటి నుండి రిపేర్లతో సీసీ కెమెరాలు పనిచేయటం లేదని తెలుపుతున్నారు. దాతలు గ్రామాలలో ఎంత సహకారం అందించిన అధికారులు వాటిని విని యోగించుకోలేని స్థాయిలో మార్చేశారని ఫౌండేషన్ సభ్యులు తెలుపు తున్నారు. దాతల సహకారంతో మండలంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా లను నిర్లక్ష్యంగా చూడటం సరైనది కాదని అధికారులు సాధ్యమైనంత తొం దరగా అన్ని గ్రామాలలోని పాడైపోయిన సీసీ కెమెరాలను గుర్తించి పూర్తి మరమ్మత్తులు చేపించి పనిచేసే స్థితిలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది..

*భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

*సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు..*

*స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం*

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి మండలాల్లోని భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహించిన కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. గత 20 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించి, అవినీతి అరాచకాలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. ఓటర్లను ఆకర్షించేందుకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయని ప్రభుత్వంగా, నిట్ట నిలువునా అందర్నీ ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ది అన్నారు. . రైతులకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి, ఉత్తమాటలతో కాలం గడుపుతోందని విమర్శించారు. కేవలం ఓట్ల సమయంలోనే రైతు బంధు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. వ్యవసాయం బాగుపడాలంటే మళ్లీ కేసీఆర్ రావాలన్నది ఇప్పుడు రైతుల అభిప్రాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర యువతను విద్యార్థులను తీవ్రంగా మోసం చేసిందని ద్వాజమెత్తారు. ఆడపిల్లలకు స్కూటీలు, నిరుద్యోగులకు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరు చెప్పి మిగిలిన హామీలన్నింటినీ ఎత్తగొట్టిందని అంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శల దాడి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రజలందరిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపం పెరిగిపోయిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో పాటు బీసీలను కూడా మోసం చేసిందని బీసీ రిజర్వేషన్ల పేరుతో జరుగుతున్న మోసాన్ని బీసీలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకి తీసుకెళ్లాలి అని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. పల్లెల్లో మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. "గ్రామాల్లో ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో కేసీఆర్ నాయకత్వం ప్రత్యేకంగా నిలిచింది. ఎట్లుండే సిరిసిల్ల, ఎట్లా అభివృద్ధి చెందిందో ప్రతి ఒకరు చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. . సమన్వయంతో, ఐక్యంగా పనిచేస్తూ గులాబీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. సిరిసిల్లలో మనను ఓడించే నాయకుడే లేడు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులే కనబడడం లేదు. బేషాజలు పక్కన పెట్టి ఐక్యంగా పనిచేయాలి. మెజారిటీ స్థానాల్లో గెలిచి, అధికారాన్ని తిరిగి సాధించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ విజయం సాధిస్తే ప్రస్తుతం ప్రజలను పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ అధికారులంతా మీకు సహకరిస్తారు. కష్టకాలంలో అండగా నిలిచిన నాయకత్వం మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోదు," అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం స్థానిక ఎమ్మెల్యేగా అండగా ఉంటానని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,ఇల్లంతకుంట మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,బోయినపల్లి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు



## రూ. 15 కోట్ల అభివృద్ధి పనులలో అంత మాయ

**అభివృద్ధి పనుల్లో అవకతవకలు**

**ఏకపక్ష టెండర్ ప్రక్రియ**

**స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్‌కే దక్కిన పనులు**

**చిన్న కాంట్రాక్టర్ల ఆశలు నిరాశే**

**అధికారుల నిర్ణయాలపై పలువురు ఆగ్రహం**

**అభివృద్ధి పనుల్లోనూ నాణ్యత లోపాలు**

**టెండర్ ప్రక్రియలో లోపాలపై పలువురు ఆగ్రహం**

**టెండర్ రద్దు చేయాలని పలువురు డిమాండ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** అభివృద్ధి పనుల్లో అవకతవకలతో పాటు, టెండర్ ప్రక్రియలు ఏకపక్ష నిర్ణయాలు చేపట్టడంతో అధికారుల పై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల మున్సిపాలిటీలో గల టి.యు.ఎఫ్.ఐ.డి.సి 3 నిర్మాణ పనుల అమలు విధివిధానాలు పాటించకుండ కాంట్రాక్టర్ పనులు చేపట్టబడటం ఎంతవరకు సమంజసంమని స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్లకే అవకాశాలు కల్పిస్తూ చిన్న కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం చేయడం, ఏకపక్ష నిర్ణయాలు సరికాదని అధికారులపై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారుజగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి.3 నిధులచే చేపట్టబడే నిర్మాణ పనులను మున్సిపల్ పరిధిలో గల వివిధ వార్డ్ లలో చేపట్టబడే పనులన్ని విడిగా టెండర్ ప్రక్రియ చేపట్టకుండ కేవలం ఒక ప్యాకేజ్ మాత్రమే రూపొందించ డం సమంజసం కాదని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందులో దాదాపు 85శాతం ప్యాకేజ్ సిమెంట్ ఇన్వాల్వ్ కన్స్ట్రక్షన్ పనుల అంచనాలతో ఉండగా మిగిలిన 15శాతం కూడా గ్రౌండ్ లో ఇంతవరకు ఉన్నటువంటి సిమెంట్ రోడ్స్ పై బి.టి. రోడ్లు లుగా మార్పు చేస్తూ అంచనాలు రూపొందించటముతో ఈ ప్యాకేజ్ టెండర్ లలో బి.టి .పనులు కేవలం 15 శాతం మాత్రమే కలిగి ఉన్నప్పటికి ప్యాకేజ్ టెండర్ లలో హాట్ మిక్స్ ప్లాంట్, మిక్స్ ప్లాంట్ తో కలిగిన బి.టి. ప్లాంట్ ఉన్నవారు మాత్రమే పాటిస్పేట్ అయ్యేవిధంగా కండిషన్స్ రూపొందించటముతో స్థానికులకు ఎవరికి కూడా అవకాశము లభించకుండా చేయడం ఎంతవరకు సమంజ సమని పలువురు పేర్కొంటున్నారు. కేవలం స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్స్ పాల్గొనే అవకాశం కల్పించటముతో గతంలో కూడా ఈ విషయాలను విడిగా టెండర్ లు చేపట్ట కలిగినవో స్థానికులకు అవకాశాలు మెరుగవునని పేర్కొంటూ పలువురు అధికారులు తెలిపినప్పటికీ ఇలాంటి మార్పు లేదని పలువురు ఆపోతున్నారు. ఇట్టి విషయమై అధికారుల దృష్టికి డిపార్ట్మెంట్ ఈ.ఎన్. సి దృష్టికి కూడా తీసుకురావటం జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. అయినప్పటికీ ఇంజనీర్ ఇన్‌చీఫ్ పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీర్ మా సూచనలను పరిగణలోకి తీసుకోకుండ ఈ టి.యు. ఎఫ్.ఐ.డి.సి.3 కి చెందిన దాదాపు రూ.15 కోట్లకు పైగా నిధులచే చేపట్టబడే పనులన్ని ఒకే ప్యాకేజ్ గా టెండర్ ప్రక్రియ చేపట్టార అని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ టెండర్ ప్రక్రియ ఫార్మాలిటీస్ పూర్తికాక పూర్వమే గౌరీ శంకర్ ఇన్ఫ్రా ఇండియా లిమిటెడ్ కాంట్రాక్టర్ పై ఆన్లైన్ బిడ్ బి. టి ప్లాంట్ సంబంధించిన వివరాలు సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సర్టిఫికేషన్ ఏవి తెలపకుండా టెండర్ అగ్రిమెంట్ గాని వర్క్ అగ్రిమెంట్ గాని లేకుండా స్థానికంగా పనులు చేపట్టబడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందనీ ఇందులో ఎంతో అవకతవకలు జరిగాయని పలువురు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఏ టెండర్ ప్రక్రియ అయినప్పటికి లోవెస్ట్ బిడ్డర్ ను గుర్తించటముతోపాటు అట్టి డిపార్ట్మెంట్ ప్రకారం బిడ్డర్ పార్టిసిపెంట్స్ అగ్రిమెంట్ పూర్తి చేసిన తర్వాత టెండర్ అగ్రిమెంట్ లో పేర్కొన్న డీటెయిల్స్ అంచనాలు ఐటమ్స్ కాంపోనెంట్ స్ అన్నీ కూడా మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆదేశాలు సూచనలు మార్కెట్ అనంతరం పనులు చేపట్టడం విధివిధానమని అంతే కానీ నియమ నిబంధన ఎక్కడ జరగలేదని పలువురు పేర్కొంటున్నారు. కానీ టి యు ఎఫ్ ఐ డి సి 3 పనుల టెండర్ ప్యాకేజ్ గా రూపొందించి ఏకపక్షంగా టెండర్ ప్రక్రియ చేపట్టబడటమే కాకుండ టెండర్ ఫార్మాలిటీస్ కంక్లూడెడ్ కాకుండానే ఏ విధమైన అగ్రిమెంట్ కూడా డిపార్ట్మెంట్ తో కుదుర్చుకోకుండానే టెండర్ బిడ్ ఆన్లైన్ లో బీటీ ప్లాంట్ అగ్రిమెంట్లో ఇంజనీరింగ్ సర్టిఫికేషన్ వివరాలు ఏవి పేర్కొన్నప్పటికీ వర్క్ ఆర్డర్ జారి కాకుండానే సదరు కాంట్రాక్టర్ జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో దాదాపు పది వార్డులు 6, 8, 13, 21, 22, 31, 32, 39, 40లలో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేయడం ఎంతవరకు సమంజసం అని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిపార్ట్మెంట్ అబ్జర్వేషన్ లేకుండా సద్వినికే బదులు దస్త్రతో పనులు చేపట్టడం కాంట్రాక్టర్ యొక్క ఆధిపత్యం కనబడుతుంద నఈ టెన్డర్లలో ఎంతో డబ్బులు చేతులు మారాయని పలువురు ఆరోపిస్తు న్నారు. ఈ విధంగా కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేపట్టకుండా ఒకవేళ వర్క్ ఆర్డర్ లేకుండానే డిపార్ట్మెంట్ మార్కౌట్ ఇచ్చినచో అట్టి మార్కౌట్ ఏ నిబంధనలకు అనుగుణంగా మార్క్ అవుట్ ఇవ్వడం జరిగిందని లేనిచో మార్కౌట్ లేకుండా డిపార్ట్మెంట్ పర్యవేక్షణ లేకుండా పనులు చేపట్టబడినటువంటి సదరు కాంట్రాక్టర్ పై డిపార్ట్మెంట్ పరంగా చర్యలు తీసుకుంటూ భవిష్యత్తులో ఈ విధంగా ఏ కాంట్రాక్టర్ కూడా డిపార్ట్మెంట్ నియమ నిబంధనలు ఉల్లంఘించకుండా మార్గదర్శకంగా ఉండే విధంగా కాంటాక్ట్ టెండర్ ప్రక్రియ రద్దుచేస్తూ ఫ్రెష్ టెండర్ ప్రక్రియ చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బాధ్యులైనటువంటి అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అభివృద్ధి పనుల్లో ఇ న్ని అవకతవకలు జరుగుతున్న ఏకపక్ష టెండర్లతో పాటు నాణ్యత లోపాలతో పనులు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు టెండర్ల పక్రియలో జరిగిన అవకత అవకాశాలను మార్పులు చేస్తూ నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
## -ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజ ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు ,కళాశాలలు , రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. 2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మెనూ ప్రవేశ పెట్టామని అన్నారు.నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు.ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు. 200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసుకున్నామని అన్నారు. వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు వేములవాడ రాజన్న ఆలయంలో జరగాయని భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలను వేములవాడ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ నాగ పంచమి రోజు పీఎం ఉష పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల రూపాయలతో అగ్రహారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బాలికల వద్ద గృహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 నెలల కాలంలో ఈ భవన నిర్మాణ. పనులు పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# నేరాలు-దారుణాలు

## విధులకు ఆటంకం కలిగిస్తూ కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ విశ్వ తెలంగాణ ఆన్లైన్ పత్రికా రిపోర్టర్ కుర్మ రమేష్ ఆర్/ఓ పొలాస కు చెందినఅతను తనకు తెలిసినవారికి మోటర్ డ్రైవింగ్ స్కూల్ లైసెన్స్ ఇప్పించే విషయంలో ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా డ్రైవింగ్ స్కూల్ లైసెన్సు ఇప్పించాలని బయభ్రాంతులకు గురిచేస్తూ నెలకు లక్ష రూపాయలు నాకు ఇవ్వాలని లేనిచో తప్పుడు వార్తలు రాస్తూ మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తానని బెదిరించి డిటిఒ సీనియర్ అసిస్టెంట్ అయిన నక్క సంపూర్ణ విధులకు ఆటంకం కలిగించి భయభ్రాంతులకు గురిచేస్తు కులం పేరుతో దూషించినందుకు గాను జగిత్యాల జిల్లా రవాణా శాఖలో సీనియర్ అసిస్టెంట్ అధికారిగా పనిచేస్తున్న నక్క సంపూర్ణ ఆర్/ఓ. కరీంనగర్ యొక్క పిర్యాదు మేరకు కుర్మ రమేష్ పై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ కేసు ను నమోదు చేశారు తదుపరి విచారణ చేపట్టి దర్యాప్తు నిమిత్తంలో భాగంగా మంగళవారం జగిత్యాల డి.ఎస్.పి డి.రఘుచందర్ తాటిపల్లిలోని ఆర్టీవో ఆఫీసును సందర్శించి విచారణ చేయడం జరిగింది చేపట్టడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని గంగంపేట కోరుట్ల కు చెందిన షేర్ దార్ వెంకటేష్ (44) అనే వ్యక్తి తన ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా కోరుట్ల బస్టాండ్ ఇన్ గేట్ వద్ద మండలంలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన ముంజం కార్తీక్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి షేర్ దార్ వెంకటేష్ కు తల, ముక్కుకి తీవ్ర రక్త గాయాలు అవ్వడంతో వెంటనే కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స గురించి జగిత్యాల లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి అక్కడి నుండి ఇంకా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కి వెళుతుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. వెంకటేష్ తండ్రి షేర్ దార్ నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

## గంజాయి పట్టివేత

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన ఓ యువకుడు గంజాయిని తరలిస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకుని సదరు యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపట్నం గ్రామంలో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ యువకుడు అనుమానస్పదంగా కనిపించాడు. దాంతో సదరు యువకుడిని తనిఖీ చేయగా అతని వద్ద 130 గ్రాముల గంజాయి లభించింది. వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకొని, యువకుడి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 10 ఏళ్లు జైలు శిక్ష

ధర్మపురి, ప్రభాతవార్త:

గత మూడేళ్ల క్రితం ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికను అత్యాచారం చేసిన యువకుడికి పదేళ్ల జైలు శిక్ష తోపాటు రూ. 5 వేలు జరిమాను విధిస్తూ ఒకటవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. సంపంగి మహేష్ అనే యువకుడు సుమారు మూడేళ్ల క్రితం మైనర్ బాలికను ప్రేమిస్తున్నట్టు,పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడగా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. సెప్టెంబర్ 27, 2022 న స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఆ సమయంలో ఇట్టి కేసును దర్యాప్తు చేసిన సీఐ కోటేశ్వర్ , ఎస్సై కిరణ్ కుమార్ లు కోర్టుకు ఆధారాలు సమర్పించగా , సాక్షులను విచారించిన అనంతరం ఒకటవ అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి నారాయణ నిందితుడు మహేష్ కు 10 సంవత్సరాల కఠినకారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానాను విధిస్తూ తీర్పునిచ్చారు.

## ముగ్గురి వ్యక్తుల పై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ కనుక దుర్గా వైన్స్ లో పని చేస్తున్న శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన గుర్రం దేవరాజు, మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పూదరి రతన్, అదే విధంగా లింగాపూర్ గ్రామానికి చెందిన పచిమట్ల శ్రీనివాస్ అనే వ్యక్తులు యజమానికి తెలియకుండా ఆరు లక్షల రూపాయలను అక్రమంగా వాడుకొని, నమ్మక ద్రోహము చేసినందున షాపు యజమాని మార్క సంపత్ ఫిర్యాదు మేరకు పై ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి మంగళవారం తెలిపారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నాగుల పంచమి వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా జరిగాయి. నాగుల పంచమి సందర్భంగా స్థానిక శ్రీ మడలేశ్వర స్వామి ఆవరణలో జంట నాగులకు, నాగపుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టకు పాలు పోసి, పండ్లు, కొబ్బరి కాయలు, దీప దూపాలతో శ్రీనివాస శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బొద్దుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ వల్లీ సేవా సంస్థ సభ్యులు 5గురు మహిళలు సేవా కార్యక్రమంలో భాగంగా భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వర్సన్ ఈర్ల స్వరూప, సారయ్య గౌడ్, నాయకులు బూతగడ్డ సంపత్, బొద్దుపల్లి రామ్మూర్తి, నూనె పరమేశ్వర్, చంద్రగిరి రవి, బీమోజు సురేందర్, నక్క సతీష్, నక్క సంతోష్, తాళ్ల కళ్యాణ్, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, అశోక్, మారేడికొండ సమ్మయ్య, లక్ష్మణ్ జూట్టీ రవి పాల్గొన్నారు.

## జూలై 30, 31 తేదీలలో కేజీబీవీలో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్

### జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జూలై 30, 31 తేదీలలో కేజీబీవీ లో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 8 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ వివిధ కోర్సులకు, అంతర్గాంలో 10 బైపీసీ, జూలపల్లిలో 15 బైపిసి, మంథని ముత్తారంలో 16 సీఈసీ, 19 ఎంపిహెచ్డబ్ల్యూ, ఓదెలలో 18 ఎంపిసి, 27 బైపిసి, పాలకుర్తిలో 19 ఎంఎల్టి, 19 బైపిసి, రామగిరిలో 10 ఎంపిసి, కంప్యూటర్ సైన్స్ 25, శ్రీరాంపూర్లో 20 సిఈసి, 2 ఎంపిహెచ్డబ్ల్యూ, సుల్తానాబాద్లో 21 ఎంపిహెచ్డబ్ల్యూ సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు నేరుగా జ్యూలై 30, 31న స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రూ.10 లక్షల రూపాయలు ఇవ్వాలంటూ ఫోన్లో ఇద్దరు వ్యాపారులను బెదిరించిన వ్యక్తి అరెస్ట్

### -అరెస్ట్ వివరాలను వెల్లడించిన గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




రూ.10 లక్షల రూపాయలు ఇవ్వాలంటూ ఫోన్లో ఇద్దరు వ్యాపారులను బెదిరించిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. గోదావరిఖని వన్టౌన్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. ఈ కేసులో మంచిర్యాల జిల్లా రెజెపూర్ మండలం ఇందారం కాన్కూర్కు చెందిన ప్రస్తుతం గోదావరిఖని చంద్రశేఖర్లో నివాసముంటున్న యాదవనేని తిరుపతిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వన్టౌన్ పరిధిలో ఈ నెల 18న ఒక వ్యక్తి కళ్యాణ్ నగర్లో వ్యాపారం చేసుకుంటున్న ఇద్దరు వ్యాపారస్తులకు ఫోన్ చేసి ఒక్కొక్కరు తలా పది లక్షల రూపాయలు ఇవ్వాలంటూ, లేకపోతే వారి కుటుంబ సభ్యులను హానీ చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అంతేకాకుండా గత కొంత కాలం క్రితం గోదావరిఖని చౌరస్తాలో ఒక వ్యక్తిని మర్డర్ చేసింది నేనేనంటూ అదే పరిస్థితి నీ ఫ్యామిలీకి కూడా పడుతుందని సదరు వ్యక్తులను బెదిరించాడని, ఆ ఫోన్ బెదిరింపులతో భయపడిపోయిన వ్యాపారస్తులు ప్రాణభయంతో ఈ నెల 22న అందులో ఓ వ్యాపారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. సదరు వ్యాపారి ఫిర్యాదులో అతనిని బెదిరించిన వ్యక్తి ఫోన్ నెంబర్ తెలుపగా ఆ ఫోన్ నెంబర్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తిరుపతిని చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని, రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసిన ఎవరిని ఉపేక్షించేది లేదని, ఒకవేళ అలాంటి పనులు చేసినట్లయితే వారిపైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ కె.రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ మహాదేవ స్వామి, శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, సాయిబాబా ఆలయంలో గల పుట్టల వద్ద పెద్ద ఎత్తున భక్తులు పుట్టలో పాలు పోసి నాగుల చవతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ మహాభారత ఇతిహాసంలో, అస్తిక మహర్షి జనమేజయ రాజును బలి ఇవ్వకుండా ఆపి, చివరికి సర్ప జాతిని ( సర్ప సత్రం ) నాశనం చేస్తాడు. తన తండ్రి పరీక్షి తుడు పాముల రాజు తక్షకుడి చేతిలో మరణించినందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి జనమేజయుడు ఈ యాగం చేశాడు . యాగం నిలిపివేయబడిన రోజు శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమి రోజున ఈ యాగం సమయంలో,



మొత్తం మహాభారతాన్ని మొదట వైశంపాయన మహర్షి వివరించాడు . అప్పటి నుండి ఆ రోజును నాగ పంచమిగా పాటిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా ఆలయాల నిర్వాహకులు, అర్చకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మురళీకృష్ణ ఉద్యోగ విరమణ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని దమ్మన్నపేట్ ఉన్నత పాఠశాలలో జులై నెలలో ఉద్యోగ విరమణ పొందిన దిండిగాల మురళీకృష్ణ సన్మాన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనేది సహజంగా జరిగే ప్రక్రియని, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ అనంతరం వారికి రావలసిన అన్ని బెన్ఫిట్స్ ను అదే రోజు అందించిన ట్లయితే ఆ ఉద్యోగి సమాజానికి, విద్యావ్యవస్థకు చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినట్లు అవుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం రావాల్సిన బెనిఫిట్స్ అందక ఆర్థికంగా మానసికంగా సామాజికంగా కృంగి పోవాల్సి వస్తుందని, ఇట్టి విషయంలో ప్రభుత్వం తన తీరును మార్చు కోవాలన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న మురళీకృష్ణ కు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భువనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాద్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరేందర్ రావు, రాజశేఖర్, మండల అధ్యక్షులు మల్హాల్రావు, ప్రధాన కార్యదర్శి మునీందర్, జిల్లా బాద్యులు కుమార్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం

**రేషన్ కార్డులు ఇస్తూ సంతోష పెడుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం**

**గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు పంపిణీ**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం మంగపేట జి.వి.ఆర్ గార్డెన్ లో గంగాధర మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పమేలాసత్పతితో కలిసి అందజేసిన ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం దశాబ్ద కాలం తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు గత 10 ఏళ్లలో ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదుఅని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో చాలామంది ప్రజలు పథకాలకు దూరమైనారు మాట్లాడారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో షాపుల ద్వారా 9 రకాల వస్తువులను అందజేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దొడ్డు బియ్యం పంపిణీ చేశారు. దొడ్డు బియ్యం తినలేక ప్రజలు వాటిని అమ్ముకున్నారుఅని సామాన్యుడు కూడా సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది



మూడు నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ చేసింది. గత పది ఏళ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిన్నరలోనే చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాము. రానున్న మూడున్నర ఏళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తాము. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకే వడ్లు కొనుగోలు చేసింది. సన్న వడ్లకు రూ. 500 చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. చొప్పదండి నియోజకవర్గం వరప్రదాయని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేయడంతో పాటు, కుడికాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తాంఅని చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అని తెలిపరు. జిల్లా కలెక్టర్ పమేలసత్పతి మాట్లాడుతూ చాలా కాలంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ నిలిచిపోయిందిఅని ప్రజలు రేషన్ కార్డులు కావాలని అడిగి అలసిపోయారు. అధికారుల దగ్గర కూడా చెప్పడానికి సమాధానం లేకపోయింది. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 15 మండలాల్లో 78,500 కొత్త కార్డులు, చేర్పులు రేషన్ కార్డులు వచ్చాయి. జిల్లాలో అత్యధికంగా గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుండడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుంది. గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, అజయ్ రావు, తోట సంధ్య,రోమాల రమేష్, సత్తు కనుకయ్య,కర్ర విద్యా సాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి గంగాధర సుదర్శన్,రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముచ్చ శంకర్, చందు, వంగల శ్రీనివాస్,మంత్రి మహేందర్, పానుగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

కమలాపూర్, ప్రభాత వార్త: **ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను** కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. గత ఆరు సంవత్సరాలుగా నత్త నడకతో సాగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ ధర్నా ఫలితంగా నిర్మాణ పనులు పునః ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, కాంగ్రెస్ బృందం నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు ఒక నెలరోజుల లోపు పూర్తి అవుతాయని రైల్వే శాఖ అధికారులు, నిర్మాణ కాంట్రాక్టర్ తెలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, నిగ్గుల లింగయ్య, విష్ణుదాసు వంశీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, ఓబిసి నాయకులు బాలపురి కనకరత్నం, కొండా రమేష్, పోతనవేన రాజ్ కుమార్, ఇస్తారి, పాక చంద్రమౌళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆలయ ఉత్తర ద్వారా అభివృద్ధి కొరకై నిధుల మంజూరి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలం గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ఉత్తర ద్వారం అభివృద్ధి కొరకై రూ. 3 లక్షలు మంజూరు కాగా అట్టి ప్రొసీడింగ్ పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు గుమ్లాపూర్ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సంద ర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మన రాష్ట్రా ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి, సంక్షేమమే, ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు

## తరగతి గదుల నిర్మాణ స్థల పరిశీలన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణ 17 వార్డు లోని కాగజీ పుర ఉర్దూ మీడియం స్కూల్ లో అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకై రూ. 49 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో స్కూల్ లో ఎక్కడ గదులు కడుతుతారో అట్టి స్థలాన్ని జువ్వాడి కృష్ణారావు పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ నిధుల మంజూరు కి కృషిచేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు 17వ వార్డు ప్రజలతో పాటు స్కూల్ నిర్వాహకులు, విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు సోగ్రబి,అక్బర్ లు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో దీపోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :**





కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శ్రీ గోదాదేవి తిరునక్షత్రం సందర్భంగా దీపోత్సవం కనుల పండుగ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహా చారి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటకం దివాకర్, రాములు, గంగాధర్, విజయకుమార్, చిట్యాల పద్మ, ఈవో ఎం. విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, లలితా సేవా ట్రస్ట్ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పెన్షన్ సమస్యల పరిష్కారంకు సంఘటితంగా ఉద్యమిస్తాం

### టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంఘటితముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో " పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ అనే విషయంలో తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం నుసమర్పించామన్నారు. ఈ సందర్భంగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పెన్షనర్లకు ఉద్యోగుల కు ఇచ్చినట్లుగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ప్రకటించాలన్నారు. ఏప్రిల్ 2024 తర్వాత రిటైర్మెంట్ అయినవారికీ పెన్షనరీ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలన్నారు. పెండింగ్ డి.ఏ.లు ఇవ్వాలని, మెరుగైన పీ అర్ ప్రకటించాలని, రూ.398 వేతనం తో నియమించబడ్డ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, నగదు రహిత వైద్య చికిత్స కోసం ఈ.హెచ్.ఎస్.ను వెంటనే అమలు చేయాలి. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కోరామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం , అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కలిసిన ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల జగిత్యాల ఏర్పడి 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులుగా జగిత్యాల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఎమ్మెల్యే ఎం సంజయ్ సంజయ్ కుమార్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాదులో కలిశారు. ఈ కళాశాలకు ఉన్నటువంటి గొప్ప చరిత్రను గత 60 సంవత్సరాలుగా స్థానిక పేద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు విద్య దానం చేసి ఎంతో గొప్ప మహనీయులను తయారు చేసిందని ముఖ్యమంత్రి కి వివరించారు. కళాశాల ఏర్పడినప్పుడు ప్రిన్సిపాల్ గా గొప్ప విద్యావేత్త డాక్టర్ కొండలరావు ఈ కళాశాలను ప్రారంభించారని తెలిపారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించి పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో అనేక రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వైస్ ఛాన్సర్గా ,విద్యావేత్తలుగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, డాక్టర్లుగా ,రాజకీయ నాయకులుగా, డాక్టర్లుగా, పరిశోధకులుగా, విద్యావేత్తలుగా, కవులుగా వ్యాపారవేత్తలుగా, ఎదిగారని అనేక రంగాల్లో రంగాల్లో ఉన్నారని తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ నెలలో జరగబోయే కళాశాల 60 వసంతాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ని ఆహ్వానిం చామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చాలా ఆనందం వ్యక్తం చేసి సానుకూలంగా స్పందిస్తూ 60 వసంతాల వేడుకలకు తాను వస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కావలసిన మహిళ వసతిగృహం, పురుషుల వసతిగృహం , పోస్ట్ గ్రాడ్యుయేషన్ నూతన కోర్సులను నివేదిక ప్రవేశపెట్టుటకు ముఖ్యమంత్రి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు అని తెలిపారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ మాట్లాడుతూ కళాశాల త్వరలో నిర్వహించుకోబోయే కళాశాల 60 వసంతాల లకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాబోతున్నందున హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల అభివృద్ధికై కృషి చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లకు కళాశాల సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగామాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచముఖ నాగేంద్ర స్వామికి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ (జి ఆర్), ఉపాధ్యక్షులు భోగరాజు కుమార్, కార్యదర్శి గాదాసు రాజేందర్, సహాయ కార్యదర్శి మహేష్ , కోశాధికారి కొక్కుల ప్రభాకర్, డైరెక్టర్లు మంచాల జమున, మ్యాన శబరి, సాంబారీ కళావతి, నరేష్, సందీప్ లు మరియు అనుమల్ల రమేష్ లతా దేవి గార్లు భక్తులకు ఆవు పాలను మరియు ప్రసాదాన్ని అందజేసినారు భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభయాంజనేయ దేవస్థానం అధ్వర్యంలో ఇంటింటా శ్రీ లలితా సహస్రనామ పారాయణం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం అరవింద నగర్లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఇంటింటా శ్రీ లలితా సహస్రనామ పారాయణం మంగళవారం పుల్లూరి నారాయణదాసు ఆశ్రమంలో ఘనంగా జరిగిందని ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, మరియు కార్యవర్గ సభ్యులు, భక్తులు మాతలు పాల్గొన్నారు.



## వన మహోత్సవం, పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘు వరణ్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**





జగిత్యాల మండలం రూరల్ లక్ష్మి పూర్ గ్రామంలో జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. అనంతరం ఆసరా పింఛన్ల పంపిణి పోస్టఫీస్ ద్వారా నూతనంగా వచ్చిన విధానం ప్రకారం పింఛను దారుల ముఖ గుర్తింపు తో పంపిణి చేసే పద్ధతిని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతు జిల్లా లో 2,26,000 ల పింఛన్ ల పంపిణి ప్రతినెల 45 కోట్ల రూపాయల పంపిణి చేయడం జరుగుతుందని ఇందులో 2,00,000 ల వరకు బ్యాంక్ ద్వారా 26000 పింఛన్ లు పోస్టఫీస్ ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోయం. పి. డి. ఓ. రమాదేవి జిల్లా డిపియం నాగేశ్వర్ రావు, మండల ఎపియం వి.గంగాధర్ ఏ. పి. ఓ. గంగాలక్ష్మణ్ పంచాయితీ సీక్రటరీ రాజేష్ సి. సి. మరియా గంగారాం మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు. సత్తవ్వ వి.ఓ. ఏ. లు రాజ్యలక్ష్మి భాగ్య లక్ష్మి లావణ్య పలువురు మహిళా సభ్యులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## జగిత్యాల జిల్లా ఉత్తమ పీఎం శ్రీ స్కూల్గా తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి ఎంపిక

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**





జాతీయ విద్యా విధానం 2020 యొక్క 5 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా అఖిల్ భారతీయ శిక్షా సంఘం కార్యక్రమంలో న్యూఢిల్లీలోని భరత్ మండపంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా ఎంపికైన జిల్లా ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలలను కేంద్రమంత్రి హెచ్ఆర్ డి మినిస్టర్ ధర్మేంద్ర ప్రధాన్ 2025 జూలై 29 మంగళవారం రోజున ఉదయం 10:00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేశారు ఇందులో భాగంగా ఉత్తమ పియం శ్రీ మోడల్ స్కూల్ గా ఎంపికైన పి ఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి పాఠశాలను జాతికి అంకితం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఆన్లైన్ వేదికగా ఢిల్లీలో నిర్వహించగా ఆ కార్యక్రమాన్ని పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు వీక్షి ంచారు ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ మోడల్ స్కూల్ కండ్లపల్లి ని జాతి అంకితం చేస్తూ శిలాఫలకాన్ని గౌరవ జిల్లా డీఈవో కె.రాము పాఠశాల ప్రిన్సిపాల్ డి.సరితా దేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణ వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ స్థానిక నాయకులు శేఖర్ రావు లక్ష్మణ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలో నాగుల పంచమి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గొల్లపల్లి రోడ్డులోని మోతె టాల్లాల్లో, శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో మహిళలు తయారు చేసిన నైవేద్యంతోపాటు, పాలు తీసుకుని రాగిచెట్టుకు ఉన్న నాగేంద్రుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు చెల్లించుకున్నారు. శ్రావణ మాసం మంగళవారం సందర్భంగా దేవాలయం భక్తులతో కిటకిటలాడుతోంది. ఈకార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

## జాతీయ కార్మిక సదస్సుకు జగిత్యాల జిల్లా నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**

స్విట్జర్లాండ్ లోని జెనీవా కేంద్రంగా పనిచేసే బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యూఐ) అనే అంతర్జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య భారత విభాగం అనుబంధ సంఘాల వార్షిక సమావేశానికి జగిత్యాల కేంద్రంగా పనిచేస్తున్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ కు ఆహ్వానం అందింది. ఈనెల 29 నుంచి 31 వరకు ఉత్తర్ ప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగే బిడబ్ల్యూఐ నేషనల్ విమెన్స్ కమిటీ సమావేశానికి అడువాల జ్యోతి, ఇండియన్ అఫిలియేట్స్ కౌన్సిల్ సమావేశానికి సైండ్ల రాజిరెడ్డి లు ప్రవాసి మిత్ర ప్రతినిధులుగా పాల్గొంటారు.

# కెసిఆర్ మేనమామలాగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించారు

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కెసిఆర్ పేదింటి మహిళలకు ఓ మేనమామల కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ వాటి పథకాలను ప్రవేశపెట్టారని, వాటినే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఎన్నికల సమయంలో తుల బంగారం ఇస్తామని ఇంతవరకు ఇవ్వడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని అమ్మక్కపేట, డబ్బా, వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దండి, ములరాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, యమపూర్, తిమ్మాపూర్, గోధుర్, ఇబ్రహీంపట్నం గ్రామాలకు మంగళవారం పర్యటించి నలపై రెండు లక్షల నాలుగు వేళ ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు విలువగల 42 కళ్యాణ లక్ష్మీ ్మ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వర్షం కారణంగా లబ్ధిదారులకు కష్టం కాకూడదని లబ్ధిదారుల ప్రతి గ్రామానికి వెళ్లి కల్యాణ లక్ష్మీ ్మ చెక్కులను అందించడం జరిగిందన్నారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు వచ్చి 10 సంవత్సరలలో రాని కష్టం ఈ 20 నెలలో వచ్చిందంటున్నారని, ఆఖరికి యూరియా కూడా సరిగ్గా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయలేకపోతున్నారని, పాసుబుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని యూరియా కొనాలంటే ముందు జింక్ కొనాలని షరతులు లు పెడుతున్నారని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోకుండా వీళ్ళని కష్టపేడుతున్నారని గడిచిన పది సంవత్సర కాలంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో వేచి ఉండలేదని ఎమ్మెల్యే వివరించారు. ఒక యూరియా బస్తా కోసం పొద్దున నుండి సాయంత్రం వరకు వేచి చూస్తే అక్కడ పొలంలో ఎవరు పని చేయాలని ఇక్కడ సమయం వృధా చేసుకోని అక్కడ డబ్బులు చెల్లించి పొలంలో వేరే వాళ్లతో పని చేయించాల్సిన కాలం వచ్చిందని రైతులు వివరించారు. అక్కడ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఏమో యూరియా ఇస్తున్నామని ఇక్కడ సీఎం ఏమో బీజేపీ ప్రభుత్వం ఇవ్వట్లేదని ఒకరి మీద ఒకరు కాలం గడుపుతు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొంచెం కూడా ధ్యాస లేదని రెండు పార్టీలు కలిసి రైతులను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. కెసిఆర్ ఉన్న పది సంవత్సరాలలోఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని కరెంటు మోటర్, ట్రాన్స్ఫర్మర్లు కాలిపోతున్న అడిగే నాథుడు లేడని తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై 100!! ప్రజలు తిరగబడతారని ఎమ్మెల్యే అన్నారు. కెసిఆర్ మూడు నెలల ముందే రైతులకు కావాల్సినటువంటి యూరియా అందుబాటులో ఉంచేవారని తెలిపారు. అది రైతుల పట్ల కేసీఆర్ కి ఉన్న బాధ్యతా అని నీళ్లు, కరెంట్, ఎరువులు, రైతుబంధు లాంటి పథకాలు ప్రారంభించి పెడితే వీళ్ళకు సరిగ్గా నడపడం కూడా చేతకావట్లేదని ఎమ్మెల్యే వివరించారు. వచ్చే సాగు కోసమైనా యూరియా ఇతర వ్యవసాయ అవసరాలకు సంబంధించినటువంటి వాటిని అందుబాటులో ఉంచాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇస్తానన్నా 4000 పెన్షన్ ఇవ్వట్లేదని తులం బంగారం ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారని దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏల్లాల దశరథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కంఠం రమేష్, జెడి సుమన్, మాజీ సర్పంచులు, పుప్పాల నర్సయ్య, సంఘం సాగర్, నాయకులు గోపిడి లక్పతి రెడ్డి, కట్ట అంజయ్య గౌడ్, సుంకరి రాజేష్, సింగిల్ విండో డైరెక్టర్ ఎలుక అశోక్ గౌడ్, సమ్మెట రఘు, తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావంతోనే ఉన్నత పదవులు

## సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్ రావు

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:



సేవాభావంతోనే ఉన్నత పదవులు లభిస్తాయి అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి కె. నాగేశ్వర్ రావు అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ ఈసి మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా ఆయనకి మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయినా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి జ్యుడిషియల్ అధికారుల సంఘానికి జగిత్యాల జిల్లా నుండి అరుణ్ కుమార్ ప్రాధాన్యత వహించడం మన అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. మెట్ పల్లి న్యాయధికారీగా ఉన్న అరుణ్ కుమార్ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. బార్ అసోసియేషన్ సన్మానం తనపై మరింత బాధ్యత పెంచిందని సన్మాన గ్రహీత మరియు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, ఈసి మెంబర్లు కట్ట నర్సాగౌడ్, మన్నె గంగాధర్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్‌ను సన్మానించిన డిగ్రీ కళాశాల సిబ్బంది

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను మంగళవారం కోరుట్ల పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ( ఎస్ బీ ఐ) కోరుట్ల శాఖ చీఫ్ మేనేజర్ పెండ్యాల మహేశ్ చంద్ర,పోడేటి సత్యనారాయణ గౌడ్ లను డిగ్రీ కళాశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి,సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ మేనేజర్ మహేశ్ చంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు ఇల్లు నిర్మాణాలు, వివిధ వాహనాల కొనుగోళ్ళు,వ్యక్తిగత రుణాలు వంటి అన్ని రకాల రుణాలను తమ బ్యాంకు మంజూరు చేస్తుందని, సిబిల్ స్కోర్ ఆధారంగా ఆ రుణాలకు వడ్డీ రేట్లను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ మేనేజర్ పెండ్యాల మహేశ్ చంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కోరారు. బ్యాంకులు మాత్రం రెండవ శనివారం పని చేసేటట్లు



చూడాలని,అప్పుడే ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని కళాశాల సిబ్బంది బ్యాంకు చీఫ్ మేనేజర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య, తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కుమార్ లతో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని మందులు వాడినా నయం కాకపోవడంతో మద్యానికి బానిసై గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ ఎంజీఎం ఆస్పత్రిలో సోమవారం మృతి చెందిన ఘటన చిల్వాకోడూర్ లో చోటు చేసుకుంది.ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి చిల్వకోడుర్ గ్రామానికి చెందిన కాసాడి బుచ్చయ్య (57) కొంతకాలంగా టీబి మరియు ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు ఎన్ని ఆసుపత్రులు తిరిగిన వ్యాధి నయం కాక పోయి సరికి మద్యానికి బానిస అయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 20వ తేదీన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. భార్య పోచవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

# మెట్‌పల్లి వార్త



## డ్రైనేజీ కూల్చివేతపై విచారణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని గోధురు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవి అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజీ కూల్చి వేశాడు. దీనిపై అదే గ్రామానికి చెందిన సంజీవ్ ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు ఎంపీఓ రామకృష్ణ మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టాడు. తాటికొండ రవి తన నూతన గృహ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన డ్రైనేజీని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినట్లు తేలడంతో, యధా విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ఎంపీ ఓ రామకృష్ణ వెంట గోధురు గ్రామ కార్యదర్శి మహమ్మద్ అర్షద్, కారోబార్ దాసరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

## నాగ పంచమి సందర్భంగా ఆవుపాలు వితరణ

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



నాగుల పంచమిని పురస్కరించుకొని మంగళవారం వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి ఆధ్వర్యంలో ఆవుపాలను భక్తులకు ఉచితంగా పంపిణీ నిర్వహించారు. ఈ ఆవుపాలు వితరణ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాగుల పంచమి సందర్భంగా పాలు అంధ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండూరి రాజేష్ కార్యదర్శి ముక్క నరేష్ మాజీ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ తాటికొండ శ్రీధర్ రమేష్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా పార్టీల మార్నింగ్ వాకింగ్‌లు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల ప్రచార జోరు ఊపందుకుంది. నువ్వా నేనా అనే విధంగా పోటీ పడుతున్నారు. ఒకరి మీద మరొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు రాలేదని ఒకరు, మీ పార్టీ ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు ఇచ్చిందని మరొకరు, రెండు లక్షల రుణ మాఫీ ఇంకా ఎప్పుడు అవుతుందని మార్నింగ్ వాకింగ్ పేరిట రెండు అధికార ప్రధాన పార్టీలు ప్రజల్లో తిరుగుతున్నారు. చిగురుమామిడి మండల చరిత్రలో గతం లో ఎన్నడూ లేని విధంగా పార్టీల నాయకులు మార్నింగ్ వాకింగ్ ల పేరుతో ప్రజలతో దగ్గరవటానికి చేస్తున్న ప్రయత్నం పలువురిని విస్మయానికి గురి చేస్తుంది. ఒక విధంగా మార్నింగ్ వాకింగ్ లు స్థానిక సమస్యలు తెలుసుకోవటానికి, తక్షణమే పరిష్కరించాటానికి ఉపయోగపడతాయని తెలుసు. కానీ అధికారం, పదవీ, హోదా లేనప్పుడు మాత్రం మార్నింగ్ వాకింగ్ వలన ఎలాంటి ఉపయోగం ఉండదని, ప్రజలు తను అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించిన అనంతరం మార్నింగ్ వాకింగ్‌లు చేస్తే బాగుంటుందని, ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవటానికి వీలుంటుందని చిగురుమామిడి మండల ప్రజలు ప్రభాత వార్త తో అంటున్నారు, అభిప్రాయ పడుతున్నారు. ఎప్పుడెప్పుడా అని ఊరిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేది ఎప్పుడో, స్పెషల్ ఆఫీసర్ల పాలన ముగిసేది ఎప్పుడో అని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# సిరిసిల్ల వార్త

## లాల్సింగ్ తండా గ్రామంలో పూర్తి అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంలో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు గాని తనకు తెలియజేయాలనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ మంగళవారం రోజు లాల్సి ంగ్ తండా గ్రామంలో క్షేత్రస్తాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో అన్నారు మండలంలోని లాల్సి ంగ్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు మంజూరు చేసిన 107 ఇండ్లకు గాను 13 మంది మాత్రమే ఇండ్లను నిర్మించుకుంటున్నారని ఇందులో 8 మంది లబ్ధిదారులు బెస్మిట్ వరకు,3 మంది లబ్ధిదారులు స్లాబ్ వరకు గోడలు పూర్తి చేశారాని 2 లబ్ధిదారులు స్లాబ్ వరకు పూర్తి చేశారాని ప్రతి ఒక్కరికి దశల వారిగా అకౌంట్లలో డబ్బులు జమ కావడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి ఉస్మాన్ అన్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు యూట్యూబ్ చానళ్ళలో సోషల్



మీడియాలో వస్తున్నా వార్తలు నమ్మవద్దని ఇందిరమ్మ రాజ్యంలో ఉండడానికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయబడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో ప్రతి పేదవాడి కల సాకారం అవుతుందని ఇంటి నిర్మాణం ఎలా పూర్తి అవుతే ఆలా దశల వారిగా నేరుగా లబ్ధిదారు అకౌంట్లలో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు కార్యక్రమంలో లాల్సి ంగ్ తండా ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్య విఠల్ నాయక్,మండల నాయకులు దేశారాజు కుమార్ లబ్ధిదారులు ఉన్నారు

## మోడల్ స్కూల్ హాస్టల్ చుట్టు పిచ్చి మొక్కలు

వీర్నపల్లి ప్రభాత వార్త: రాజన్న

సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని మోడల్ స్కూల్ లోని బాలికల హాస్టల్ విశ సర్పలకు క్రిమికిటకాలకు, దోమలకు నిలయంగా మారిపోంది, హాస్టల్ చుట్టు ఎపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, దాట్టంగా పెరిగిన చెట్లు హాస్టల్ కు అమర్చిన ఇనప జాలిలా నుండి దోమలు కిటకాలు వస్తుంటాయని హాస్టల్ విద్యార్థినీలు అన్నారు వాటిని హాస్టల్ సిబ్బంది చోద్యం చూస్తున్నారు తప్ప క్లిన్ చేయడం లేదాని హాస్టల్ చుట్టు పారిశుధ్యం కొరవడి విద్యార్థినీలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అనుకోని ప్రమాదాలు జరిగితే ఎవ్వరు బాద్యులని విద్యార్థుల తల్లితండ్రులు అంటున్నారు హాస్టల్ లో విద్యార్థులకు త్రాగునీటి సమస్యతో పాటు స్నానాలకు ఉపయోగించే వేడినీటి సమస్య ఉందని చలికాలం వర్షాకాలం చల్లటి నీటిని వాడుతున్నట్టు తెలిపారు ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదాని



ఇప్పటికైనా హాస్టల్ చుట్టు ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి హాస్టల్ చుట్టు పారిశుధ్య పనులు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ఆయా గ్రామాల్లో కేసీఆర్ కిట్ల పంపిణి

ఇల్లంతకుంట,ప్రభాతవా



, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన్నిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో బాగంగా మంగళవారం కేసీఆర్ కిట్లను అందించారు.మండలంలోని ఓబులాపూర్,గూడెపుపల్లి, గాలిపెల్లి గ్రామాలలో తల్లీ బిడ్డలకు అందజేశారు.కేసీఆర్ కిట్లతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగాయని, శిశు మరణాలు తగ్గాయని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, అరె కొమురయ్య,ఎర్రవెల్లి మల్లయ్య,పాశం రాజిరెడ్డి, అలువాల రాజేశం, బొల్గాం పరశయ్య గౌడ్, బొల్గాం బాలయ్య గౌడ్ ,నూకల శ్రీశైలం, నల్గొండ సురేష్,నారెడ్డి కనకారెడ్డి,నారెడ్డి ప్రసాద్ రెడ్డి,వినోద్ , విక్రమ్,నారెడ్డి రాజిరెడ్డి, వికృతి సత్తిరెడ్డి, గూడెల్లి శ్రీనివాస్, గూడెల్లి నాగరాజు, గూడెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టికొరకు ప్రభుత్వం అధికారులు సకరించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మాది వీర్నపల్లి మండలం లాల్సి ంగ్ తండా గ్రామం నా పేరు భూక్య లక్ష్మి ౖ ౹ౖ నరహరి నాకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది బెస్మిట్ వరకు పూర్తి చేశాం లక్ష రూపాయల బిల్లు నా అకౌంట్లో జామ కావడం జరిగింది బెస్మిట్ నింపడానికి మట్టి కొరకు ఇబ్బందిగా ఉంది మట్టి నింపితే గాని గోడలు నిర్మించాడనికి స్లాబ్ పోయడానికి విలుకదాని ప్రభుత్వం అధికారులు సహకరించాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మట్టితో సమస్య ఏర్పడుతోందని లబ్ధిదారు లక్ష్మి ౖ అధికారులను కోరుతున్నారు తనకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లో జిల్లెల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం క్షేత్ర పర్యటన చేసినట్లు వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దలింగాపూర్, అనంతారం గ్రామాల్లో పర్యటించి వివిధ రకాల నేలల స్వభావం, ఏర్పడే విధానంపై అధ్యయనం చేశారు.రైతులు పండించే వివిధ రకాల పంటలు వాటిలో చేపట్టే యాజమాన్య పద్ధతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మధుకర్, సాయి కుమార్,అర్చన తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కనుసన్నల్లో కుట్రలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..తంగళ్ళపల్లి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ కేటీఆర్ కనుసన్నల్లో కుట్ర రాజకీయాలు జరుగుతున్నాయని ఆరోపించారు.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య శ్రీరంగ నీతులు మాట్లాడడం విడ్డూరం అని అన్నారు.పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేసాం అని స్పష్టం చేశారు. సంక్షేమం,అభివృద్ధి ప్రజా పాలన లక్ష ్యం అని పేర్కొన్నారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి దోపిడి పాలన కొనసాగించింది మీరు అని మండిపడ్డారు.గత పాలనలో జరిగిన దోపిడి దారులకు నాయకుడు తోట ఆగయ్య అని అన్నారు.ప్రజలకు అన్యాయం జరగద్దని ప్రతి విషయంలో బాధ్యతాయుతంగా పనిచేసే కలెక్టర్ పై ఆరోపణలు చేయడం సరికాదు అని అన్నారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,నేరెళ్ల నరసింగం,లింగాల భూపతి,కట్కం రాజు,శ్రీకాంత్ గౌడ్,బైరినేని రాము,పొన్నాల పరుశురాం,మునిగల రాజు, కావట మల్లేశం,ఆరేపల్లి బాలు,గనది కిషన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు..

## సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. పెంచలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. డెంగ్యూ జ్వరం తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగారం గ్రామానికి చెందిన యువకున్ని పరామర్శించి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలు, ల్యాబ్ సేవలు, ఫార్మసీ మరియు అత్యవసర విభాగాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రి కి వచ్చే రోగులకు అన్ని వేళలో అందుబాటులో ఉండాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట ఆసుపత్రి వైద్యాధికారులు సింధు, సుష్మ, నాగరాజు, రంజిత్ మరియు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో 200 నాటు కోళ్లు మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త



:గంభీరావుపేట మండలం నర్మా ల గ్రామంలో మంగళవారం వీధి కుక్కల దాడిలో దాదాపు 200 నాటు కోళ్లు మృత్యువాతకు గురయ్యాయి. గ్రామానికి చెందిన పిట్ల నర్సి ంలు షెడ్డులోకి కుక్కల గుంపు ప్రవేశించి కోళ్లపై దాడి జరపడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. షెడ్డులోని కొన్ని కోళ్లు తప్పించుకొని వెళ్లే ప్రయత్నంలో కుక్కలు వాటిని వెంటాడి చంపాయని యజమాని నర్సి ంలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి సంఘటనతో దాదాపు రూ. 1లక్ష 50వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

## ఎన్ఆర్ జిఎస్ కింద పలు గ్రామాల అభివృద్ధి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్ జిఎస్ నిధుల ద్వారా పలు గ్రామాలలో అభివృద్ధి జరిపినట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి అన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన మంగళవారము గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిప్రధాని మోదీ గారి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధికి రూ. 12 లక్షల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. 10 ఏళ్ల బిఆర్ ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీ లో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవ చేశారు. బీజేపీ కి కార్యకర్తలే బలమనివచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీజేపీ అభ్యర్థులు గెలవడం తద్యమన్నారు. జిల్లా నాయకత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వైఫల్యాలు ఎప్పటికప్పుడు గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, మండల ప్రధాన కార్యదర్శి విగ్నేష్ లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజిబుల్ పోలీసింగ్ బలోపేతం చేయాలి

**◆ నేర సమీక్ష సమావేశం లో సీపీ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా విజిబుల్ పోలింగ్ అమలు చేయాలని సిపి గౌస్ ఆలం సూచించారు. మంగళవారం కమిషనరేట్ కేంద్రంలో అర్ధ వార్షిక నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు చేశారు.

**◆ఎన్నికల సన్నద్ధత, గ్రామ పోలీసింగ్ బలోపేతం**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని సీపీ గౌష్ ఆలం ఆదేశించారు. ముఖ్యంగా సున్నితమైన గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని, అవసరమైతే అదనపు బలగాలను సమకూర్చుతామని తెలిపారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామ పోలీస్ అధికారుల వ్యవస్థను బలోపేతం చేయాలని సీపీ ఆదేశించారు. డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌లను ఇన్‌ఛార్జ్ అధికారులుగా నియమించాలని సూచించారు. సెక్టార్లను తిరిగి ఉప సెక్టార్లుగా (ఒకే మార్గంలో ఉండే రెండు మూడు గ్రామాలను కలిపి) విభజించి, వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని తెలిపారు. దీని ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలందించగలమని ఆయన పేర్కొన్నారు.

**◆నేరాల నియంత్రణ, నిఘా**

అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై సమీక్షి ంచిన సీపీ, గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షి ంచి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు.

**◆సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల నివారణ**

రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని సీపీ తెలిపారు. పెండింగ్ వారెంట్‌లను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను "బ్లాక్ హోల్స్"గా గుర్తించి, తక్షణ తాత్కాలిక నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగాన్ని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలని సీపీ ఆదేశించారు. వీటి నిర్మూలనకు చర్యల్లో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు చేస్తూ తరచూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలీసు స్టేషన్లకు, అధికారులకు ప్రభుత్వం కేటాయించిన వాహనాలను సీపీ తనిఖీ చేశారు. వాహనాలను సక్రమంగా వాడుకోవాలని, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సరైన శిక్షణ అందించాలని సూచించారు.

**◆పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సన్మానం**

పలు కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా కృషి చేసినందుకు గాను కరీంనగర్ జిల్లాలోని అన్ని కోర్టుల్లో పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా తీసుకునే చర్యల్లో పోలీసు అధికారులకు గల సందేహాలను వారు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ (పరిపాలన), అడిషనల్ డీసీపీ (ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు శ్రీనివాస్, విజయకుమార్, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, సతీష్, వెంకటస్వామి, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె శ్రీరాములు, అడిషనల్ పీపీలు ఏ రాములు, గౌరు రాజిరెడ్డి, పి కుమార స్వామి, కె జాన్సీ, ఏపీపీలు గాయత్రి, జి వీరాస్వామి, ఏ రంజిత్ కుమార్, లతో పాటు కమిషనరేట్‌లోని ఇతర పోలీస్ ఉన్నత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో కలెక్టర్ సత్యప్రసాద్ అకస్మిక పర్యటన

**రెవెన్యూ, ఆరోగ్య మందిర్, ప్రభుత్వ పాఠశాలలల తనిఖీ**

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా పర్యటణ చేసి మండలంలోని పలు కార్యాలయాలు పాఠశాలలను తనిఖీ చేశారు. పర్యటనలో భాగంగా తహసిల్దార్ కార్యాలయం సందర్శించి రికార్డులు పరిశీలన చేసరు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను సందర్శించి రికార్డులు పరిశీలించి తనిఖీ చేశారు. సబ్ సెంటర్ కు వచ్చిన సిబ్బందితో మరియు వచ్చిన పేషంట్లతో సౌకర్యా ల గురించి ఆరా తీసారు. మండలంలో ప్రారంభిస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటి నిర్మాణం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి గ్రంథాలయాన్ని తనిఖీ చేసి వివరాలు



అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మదనమోహన్, డీఎంహెచ్వో శ్రీనివాస్, డిఇఓ రాము, హౌసింగ్ డిఈఇ , తాహసిల్దార్ సుజాత, ఎంపీడీవో భీమేష్, ఎంఈఓ నాగభూషణం, పాఠశాల ప్రధనోపాధ్యాయులు సంగనభట్ల మూర్తి, జూపక సుదర్శన్, మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులు , ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గడువులోగా రామగుండం నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగర కార్పొరేషన్ పరిధిలో పెండిరగ్ సంప్ నిర్మాణ పనులు పూర్తి చేసి శుక్రవారం నాటికి త్రాగునీటి సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో జరిగే రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనుల నేపథ్యంలో అవసరమైన త్రాగు నీటి పైప్ క్లైన్ షిఫ్టింగ్ పనులు వీలైన ప్రాంతంలో ప్రారంభించాలని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా పనులను ఒకసారి పరిశీలించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎంపిక చేసిన స్థలాలలో పనులు ప్రారంభం కావాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఈఈ భావ్ సింగ్, ఈఈ ఇంట్రా శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల యూరియా, ఎరువుల గోడాములను సందర్శించి వాటిని రైతులకు పంపిణీ చేస్తున్న విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వాటికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట స్థానిక ఇంచార్జ తహసిల్దార్ సుమన్, సిబ్బంది ఉన్నారు.

## దండం పెడతా..నా కుమారుణ్ణి ఆదుకోండి

మల్లాపూర్, ప్రభాతవార్త:



ఎడారి దేశం అయిన దుబాయి కి అప్పు చేసి, కుటుంబ పోషణ కోసం వెళితే..విధి వెక్కిరించి అనారోగ్యానికి గురైన ఓ అభాగ్యుడి కన్నీటి వ్యధ తీర్చి ఆదుకోవాలని అతడి తల్లి తల్లడిల్లుతున్న సంఘటన మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామానికి చెందిన బోడ నవీన్ ఇటీవల దుబాయ్ లో అనారోగ్యానికి గురై ఐదు రోజుల క్రితం స్వగ్రామానికి రావడం జరిగింది. నవీన్ కు మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చేర్పించగా..సర్జరీ చేయాలని, ఖర్చు సుమారు రూ.5 లక్షలు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో..దానికి అయ్యే ఖర్చు కుటుంబ సభ్యులకు స్తోమత లేకపోవడంతో..మా కుమారున్ని దాతలు ముందుకు వచ్చి ఆదుకుని ఎలాగైనా బతికివ్వాలని తల్లి వేడుకుంటుంది. బాధితుడి నిరుపేద కుటుం బాన్ని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని గల్ఫ్ నాయకులు అశోక్ తదితరులు విన్నవించారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**-విధులకు హాజరు కాకపోవడంతో వివరణకై మెమో జారీ**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో ఉదయం 11.30 గంటల వరకు ఆర్ఎంఓ డాక్టర్ టివి.రాజశేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజశేఖర్, ఎంఎన్ఓ శంశీర్ ఖాన్, ఎన్సిడి కాంట్రాక్ట్ ఉద్యోగి సాహితీ ప్రియలు విధులకు హజరు కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ గమనించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం లేదా సమయపాలన పాటించకుండా ఆసుపత్రికి లేటుగా రావడం, బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయకపోవడంపై 3 రోజులలో వివరణ ఇవ్వాలని తెలుపుతూ కలెక్టర్ మెమో జారీ చేశారు. విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి విధులను వైద్య సిబ్బంది, వైద్యులు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఆయిల్ ఫామ్స్ బాయ్ అవగాహన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మల్యాల్ మండలంలోని మాల్యాల్ రైతు వేదికలో రైతులకు ఆయిల్ పామ్ సాగు మరియు వివిధ ఉద్యాన పంటలు పథకాలపై పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్రీ శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. వి. భాస్కర్ , మండల వ్యవసాయ అధికారి శ్రీ. కె. చంద్రదీపక్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీ. కారుణ్య, లోహియా కంపెనీ క్షేత్ర కార్యనిర్వహాకుడు అనిల్ కుమార్, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# సరస్వతీ పుత్రునికి ఎమ్మెల్యే సాయం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



సరస్వతి పుత్రుడికి లక్ష్మీ ్ర కటాక్షం లేకపోవడంతో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తాను సాయం చేయడమే కాకుండా ఇతరులను సాయం చేసేలా ప్రోత్సహించారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన మాచంద్రకళ శంకర్ దంపతులు పేద కుటుంబం. వీరు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు కుమారుడు మహేష్ , కూతురు వైష్ణవి ఉన్నారు. మహేష్ కిఎన్ఐటీలో సీటు సాధించిన లక్ష్మీ ్ర కటాక్షం లేకపోవడంతో విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది. మహేష్ విషయం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు తెలియడంతో ఆయన ఆర్థిక సహాయాన్ని చేయడానికి ముందుకు వచ్చారు. అంతేకాదు రాజకీయ నాయకుల తో పాటు అధికారులను సైతం ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీంతో నియోజకవర్గంలోని అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం ముందుకొచ్చి తమ వంతు సహాయంగా 3,30,000 ఆర్థిక సహాయాన్ని జమ చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహేష్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థిక సహాయం చెక్కును అందజేసి, అభినందించి సన్మానించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మహేష్ ను ఆదుకునేందుకు ముందుకొచ్చిన దాతలను సైతం ఎమ్మెల్యే అభినందించారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే ఈ దంప తులు తమ పిల్లల్ని ప్రభుత్వ గురుకులాల్లో చదివించుకుంటున్నారు. మహేశ్ జేఈఈ మెయిన్స్ రాసి ఆల్ ఇండియా 453 ర్యాంకు, ఎస్సీ విభాగంలో 17 ర్యాంకును సాధించారు. దీంతో తమిళ నాడులోని తిరుచిరాపల్లి జాతీయ సాంకేతిక విద్యాలయం(ఎన్ఐటీ)లో ఆర్కిటెక్చర్లో సీటు పొందాడు. మొదటి ఏడాది మొత్తం రూ.1.50 లక్షలు చెల్లిం చాల్సి ఉందని మహేశ్ చెప్పాడు. ముందుగా రూ. 15 వేల ప్రవేశరుసుం చెల్లిం చామన్నాడు. రెండో సంవత్సరం రూ.1.17 లక్షలు, మూడో ఏడాది రూ.1.20 లక్షలు, నాలుగో ఏడాది రూ.1.27 లక్షలు, ఐదో సంవత్సరానికి రూ.1.25. లక్షలు చెల్లించాల్సి ఉందని వివరించాడు. కూలీ పనులు చేసుకునే తమకు అంత ఫీజు చెల్లించే స్తోమత లేదని. దాతలు ఆదుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. విద్య ఉంటే తప్పకుండా ఉన్నత చదువులు చదివి ప్రయోజకులవుతారని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. విద్యలో రాణిస్తే తప్పకుండా లక్ష్మీ ్ర కటాక్షం లభిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే మహేష్ ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దాతలు ముందుకొచ్చి మహేష్ కుటుంబానికి సాయం అందించాలని ఆయన కోరారు. భవిష్యత్తు కాలంలో మంచి స్థానానికి ఎదిగి పేదవారికి సహాయం అందించాలని మహేష్ కు ఎమ్మెల్యే సూచించారు.

# వన మహోత్సవం లక్ష్యం పూర్తి చేయాలి

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం నిర్దిష్ట లక్ష్యాన్ని పూర్తిచేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాన్ని, నాటిన మొక్కల సంఖ్యను సమీక్షి ంచారు. ప్రతి శాఖకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని, నాటిన మొక్కలకు జియో టాకింగ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ గురుకుల సంక్షేమ పాఠశాలలు, కళాశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు చేసేందుకు కావలసిన వివిధ సరుకులకు సంబంధించి ఈ ఏడాది టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సరుకుల పరిమాణాన్ని వివిధ సంక్షేమ శాఖల అధికారులు జిల్లా స్థాయి కొనుగోలు కమిటీకి సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని భవిత, కేజీబీవీలలో భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే గ్రౌండింగ్ అయిన పనులను వేగవం తంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, డి ఆర్ డి ఓ అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

పదేళ్లు ఎదురు చూసిన పేదింటి సొంత ఇంటి కల కేవలం పద్దెనిమిది నెలల కాలం లోనే నిజం కాబోతుందని లబ్ధిదారులు అంటున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చిగురుమామిడి మండలం లో శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే మండల కేంద్రం లో మండల పరిషత్ కార్యా లయ ఆవరణంలో నిర్మాణం అయిన మోడల్ ఇందిరమ్మ ఇంటి నమూనా మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇక లబ్ధిదారులు అయితే ప్రత్యేకంగా మోడల్ హౌజ్ చూడటానికి మండల కేంద్రానికి వస్తున్నారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి కొన్ని గ్రామాల్లో ఇప్పటికే మెదటి బిల్ లక్ష రూపాయలు వచ్చాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని గ్రామాల్లో బేసిమెట్, ఫిల్లర్స్ పూర్తి కాకపోవటం వలన మొదటి బిల్ లక్ష రూపాయల



రాలేదని అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి జాబితా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇక అర్హులైన రెండవ ఇండ్ల జాబితా కూడా సిద్ధం చేయాలని అర్హతలు ఉండి మొదటి జాబితాలో పేర్లు రాని వారు కోరుతున్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

**మానకొండూర్, ప్రభాతవార్త :**




మానకొండూరు మండల కేంద్రంలోని బాలురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న 6వ తరగతి విద్యార్థులు మంగళవారం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు, లోయర్ మానేరు డ్యామ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు బడి పై ఆసక్తి పెరిగేలా, వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు ఇంటి బెంగ తగ్గించడానికి క్షేత్ర సందర్శన చేయడం జరిగిందని తెలిపారు. జల వనరులు డ్యామ్ ను స్వయంగా పరిశీలించడానికి ఈ క్షేత్ర పర్యటన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉజ్వల పార్కులో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటవీడుపులు, ఆట పాటలతో కేరింతలతో ఆవరణమంతా మారుమోగింది. క్షేత్ర సందర్శన ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నళిని , ఎం .శ్రీనివాస్, యన్. చంద్రశేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముల్కనూరు మోడల్ స్కూల్ సీట్ల భర్తీ కొరకు ప్రకటన

**◆ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్**

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ లో గల మోడల్ స్కూల్ లో 6 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల ను భర్తీ చేస్తున్నట్లు గా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మంగళవారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఆరవ తరగతిలో 51 ఖాళీలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో 17, సీ.ఈ.సీ లో 13, ఎం ఈ సి. లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని వారు తెలిపారు. అర్హులు, ఆసక్తి కలిగివిద్యార్థులు పాఠశాల పని దినాల్లో వారి యొక్క ఆధార్, స్టడీ, కండక్ట్, క్యాస్ట్ తదితర సర్టిఫికెట్లను తీసుకొని పాఠశాలలో నేరుగా సంప్రదించవలసినదిగా ప్రిన్సిపాల్ కోరుతున్నారు. విద్యార్థులకు అన్ని రకాలైన సౌకర్యాలతో బాటు, శిక్షణ, అనుభవం కలిగిన అధ్యాపక బృందంచే చక్కటి విద్యా బోధన, విశాలమైన క్రీడా మైదానం, డిజిటల్ పద్ధతుల ద్వారా కూడా తరగతుల నిర్వహణ ఉంటుందని ప్రిన్సిపాల్ అంటున్నారు.

## కేజీబీవి లో స్పాట్ అడ్మిషన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**❖ ఎస్. ఓ. కిరణ్ జ్యోతి**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కేజీబీ లో ఆరవ తరగతి లో 10,ఏడవ తరగతి లో 7, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అకౌంటెంట్!! టగ్జేషన్ లో ఖాళీ గా ఉన్న సీట్లకు పదోవ తరగతి ఉత్తీర్ణులైన బాలికల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ఎస్ ఓ పడాల కిరణ్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి ఉన్న బాలికలు పదవ తరగతి మెమో, టీసీ, బోనఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, పాస్ ఫోటోలతో పాఠశాల లో దరఖాస్తూ చేసుకోవాలని తెలిపారు.

## 31న గురుకులల్లో స్పాట్ అడ్మిషన్స్ కు కౌన్సిలింగ్

**◆డి సి ఓ, దేవంపల్లి ప్రిన్సిపాల్ జగన్నాథం**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

ఈనెల 31న, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గాను మిగిలిన సీట్ల భర్తీ కై జిల్లాలోని గురుకులల్లో స్పాట్ అడ్మిషన్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించబడునని డిసిఓ, దేవంపల్లి ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం ఒక ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని మానకొండూరు ( దేవంపల్లి, సి ఓ ఈ బాలురు ), జమ్మికుంట ( బాలురు ), హుజూరాబాద్ (బాలికలు) గురుకులల్లో ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు, అలాగే కరీంనగర్ (చింతకుంట, బాలికలు) గురుకులంలో ఒకేషనల్, సీఈసీ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 2025 మార్చి, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల పదోవ తరగతి మెమోతో పాటు, ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 31న నిర్వహించే స్పాట్ అడ్మిషన్స్‌కు ఉదయం 9 గంటల సమయం వరకు గురుకు లాలకు వెళ్లి తమ యొక్క పేరును రిజిస్ట్రేషన్ చేయించుకో వాలని, తర్వాత విద్యార్థుల యొక్క మెరిట్ ప్రకారం, రిజర్వేషన్ ప్రతిపాదికన ద్వారా కాళీ సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ జగన్నాథం తెలిపారు. జిల్లాలోని పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# గరిబోళ్లకు అండగా.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం..

## లబ్దిదారులకు 51లక్షల విలువ గల చెక్కుల పంపిణీ.. ఒడితల ప్రణవ్



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గరిబోళ్లకు అండగా నిలిచి, ప్రజాప్రభుత్వమని మన్ననలను పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల్లో 20మాసాల కాలంలో నిలిచిపోయిందని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని ఐదు మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని 147మంది లబ్దిదారులకు 51లక్షల 14వేల రూపాయల విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు ప్రణవ్ బాబు చేతుల మీదుగా అందజేసారు. హుజురాబాద్ పట్టణంలో 15మంది లబ్దిదారులకు 5లక్షల 25వేల రూపాయలు, హుజురాబాద్ మండలంలో పలు గ్రామాలకు చెందిన 29మంది లబ్దిదారులకు 11లక్షల 3వేల రూపాయల విలువ చేసే చెక్కులను, జమ్మికుంట పట్టణానికి చెందిన 16మంది లబ్దిదారులకు 6లక్షల 88వేల రూపాయల చెక్కులను, జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11మందికి మూడు లక్షల 53వేల 500రూపాయల విలువ చేసే చెక్కులను, ఇల్లందకుంట మండలంలోని 7గురు లబ్దిదారులకు 1లక్ష 48వేల రూపాయలు, వీణవంక మండలంలోని 35మంది లబ్దిదారులకు 12లక్షల 19వేల 500 రూపాయల చెక్కులను, కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 34మంది లబ్దిదారులకు 10లక్షల 76వేల 500 రూపాయల విలువ గల చెక్కులు ఒడితల ప్రణవ్ బాబు ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన అధ్యక్ష, కార్యదర్శుల, సీనియర్ నేతల సమక్షంలో లబ్దిదారులకు పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా ఆశేశంగా తరలివచ్చిన లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ అనేక కుటుంబాలలో ఆర్థిక పరిస్థితులు బాగోలేక అనారోగ్యాలతో అసుపత్రి పాలై, అప్పులపాలై ఇబ్బందులకు గురవుతున్న గరిబు కుటుంబాలకు నియోజకవర్గంలోని పలువురు పేదల విజ్ఞప్తి మేరకు దరఖాస్తులు ప్రభుత్వానికి పంపించి, ఇప్పటికి వందలాది మందికి సిఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించి సంబంధిత చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందని ఒడితల ప్రణవ్ వెల్లడించారు. ఎప్పుడు, ఎక్కడ పేదలకు కష్టం వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల వాకిట్లో అండగా నిలుస్తుందన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఎంతమాత్రం జాప్యం చేయకుండా సంబంధిత చెక్కులను వారి వారి బ్యాంకు ఖాతాలలో తక్షణమే జమ చేసుకోవాలని ప్రణవ్ బాబు విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గంలో ప్రభుత్వం నుండి వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి లబ్దిదారులకు గడువు ముగిసిన చెక్కులను అందజేస్తున్నారని అలా చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ ప్రోటోకాల్ అని మాటిమాటికి రాద్ధంతం చేసే ఎమ్మెల్యే లబ్దిదారులకు చెక్కులు ఇచ్చే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో కట్ చేసి ఇవ్వడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝూన్సీ రవీందర్, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గూడెపు సారంగపాణి, ఎక్కటి సంజీవ్‌రెడ్డి, దేశిని కోటి, బాల్సాని రమేష్ గౌడ్, పర్శురాం రావు, సుంకరి రమేష్, సలీంపాషా, నేరెళ్ల మహేందర్‌గౌడ్, సందమల్ల బాబు, సాయిని రవి, కొల్గూరి కిరణ్, పర్లపల్లి నాగరాజు, వేముల పుష్పలత, తోట స్వప్న, పాతకాల అనిల్, పుల్ల రాధ, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, గన్ను అశోక్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు భారతదేశ రూపు మార్చడంలో ఎంతో తోడ్పాటును ఇచ్చే విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు సందర్శించి, పరిశీలించారు. పాఠశాలలోని గదులను, వంటశాల, వండిన భోజనాన్ని, భోజనశాలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పరిశీలించారు. ఇటీవల నాలుగు రోజుల క్రితం విద్యార్థులను రాత్రివేళల్లో ఎలుకలు కర్చిన పిల్లలతో కలిసి వాళ్లను కూర్చోబెట్టుకుని మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులను జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలోని గురుకుల పాఠశాలలో ఎదో ఒక చోట ఎప్పుడు దుసంఘటనలు జరుగుతున్నాయని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. గురుకులాలలో ఫుడ్ పాయిజన్ జరిగి పిల్లలు ఆసుపత్రుల పాలవుతున్నారని, మరికొన్ని చోట్ల వేదింపులకు తాలలేక ఆత్మహత్యలకు పాల్పతున్నారని, ఎలుకలు పిల్లలను కరుస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యశాఖలో ఉన్నన్ని తప్పిదాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ గురుకుల హాస్టల్‌లలో 11మంది విద్యార్థులకు ఎలుకలు కరిచిన ఎలాంటి చర్యలు ఇంత వరకు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం నిద్రమెలుకుని పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖను కంటికిరెప్పాలా కాపాడాలన్నారు. హుజురాబాద్ పట్టణంలోని మరో ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థి మద్యం సేవించడం, సిగిరెట్లు, గుట్కా పోట్లలు దొరకడం దురదృష్టకరమన్నారు.



### మీ పిల్లలని ఎలుకలు కరిస్తే.. ఇలాగే వ్యవహరిస్తారా..? ఎమ్మెల్యే ఆగ్రహం

హుజురాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావుపూలే పాఠశాలలో జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రిన్సిపల్ రాణిని మీ పిల్లలని ఎలుకలు కరిస్తే మీరు ఇలాగే స్పందిస్తారా..? అంటూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసారు. వారం రోజులుగా 11మంది విద్యార్థులను ఎలుకలు కరిచినప్పటికి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పట్టించుకోకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే ఇలాంటి సంఘటనలే చోటు చేసుకుంటాయని పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. పిల్లల పట్ల ప్రిన్సపల్, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. భవిష్యత్తులో పిల్లల ప్రాణాలతో ఆడుకోవద్దని ఆయన అన్నారు. గురువులు పిల్లలకు దేవుళ్లతో సమానమని, వారిని కన్నబిడ్డలా చూసుకోవాలన్నారు. రెండు ప్రభుత్వ హాస్టల్‌లపై జరిగిన సంఘటనలపై అధికారులు విచారణ జరిపి, బాధ్యులైన వారిపై సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిని డిమాండ్ చేసారు. విద్యార్థులతో ముచ్చటించిన కౌశిక్‌రెడ్డి వారికి ధైర్యాన్ని నూరిపోసి, ఇక ముందు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కౌశిక్‌రెడ్డి పిల్లలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కపల్లి రాజేశ్వర్‌రావు, సత్యనారయణరావు, కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, రామస్వామిలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన.. ఎమ్మెల్యే

హుజురాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి పలువురు బిఆర్ఎస్ నేతల సమక్షంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదిముబార్‌కు చెందిన నియోజవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు అందజేసారు. 53లక్షల 6వేల రూపాయల విలువ గల చెక్కులను అందజేసారు. నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలానికి 34 కళ్యాణలక్ష్మి చెక్కులు, హుజురాబాద్ పట్టణానికి 19చెక్కులు, కమలాపూర్‌కు 49చెక్కులు ఆయన అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేసారు. పేద కుటుంబాలు ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలకు తలొగ్గి అధికారాన్ని కట్టబెట్టాయని, లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికి ఇంత వరకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ప్రభుత్వం తులం బంగారం పథకం అమలు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి శాలినిరెడ్డిలతో పాటు బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.




## ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్‌లో కాంట్రాక్టర్ నిర్బంధం గదికి తాళం.. ఆందోళన





**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** పొట్టకూటికోసం కాంట్రాక్టర్‌ను నమ్ముకుని ఆయన దగ్గర పనిచేసిన పాపానికి ఆ కాంట్రాక్ట్ ఉద్యోగుల సొమ్మును కాజేసిన మంజు ఎలక్ట్రికల్ సివిల్ వర్క్ కాంట్రాక్టర్ హుజురాబాద్ పట్టణానికి చెందిన నరేంద్ర చారిని మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు మూడు సంవత్సరాలు గడుస్తున్న మా డబ్బులు మాకు ఇవ్వడం లేదంటూ నరేంద్ర చారిని నిలదీసి, విద్యుత్ కార్యాలయలో నిర్బందించి, కార్యాలయానికి తాళం వేసి, దాని ముందు బైఠాయించిన బాధితులు రచ్చ సతీష్, శ్రీపతి రమేష్‌లు ఆందోళనకు దిగారు. ఈ విషయం ఆనోట.. ఈనోట పట్టణంలో తీవ్ర దుమారమే లేపింది. బందించిన కార్యాలయం వద్దకు జనం చేరుకుంటుండంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ నరేంద్ర చారి బాధితులతో చర్చలు జరిపి, వారికి రావల్సిన అసలు, ఇంట్రస్ట్ మొత్తం కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చే విధంగా కాగితం రాసి కాంట్రాక్టర్ ఉద్యోగులకు ఇచ్చే విధంగా ఒప్పందం కుదర్చడంతో సుమారు గంటసేపు ఉద్రిక్త పరిస్థితుల నడుమ సమస్య సద్దుమనిగింది. ఈ సంఘటనపై కాంట్రాక్టర్ నరేంద్ర చారి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేసిన ఆరోపణలు నిజం కాదని, వారికి రావల్సిన ఇంట్రస్ట్ నేను వాడుకోలేదని ఆయన వివరణ ఇచ్చారు. ఒప్పందం కుదరడంతో సమస్య సద్దుమనిగింది.

## ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలకు హుజూరాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్సు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ) హుజురాబాద్ డిపో భక్తుల కోసం ఓ శుభవార్తను ప్రకటించింది. మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన మానస దేవి మందిరం, ఏడుపాయల దుర్గమ్మ దేవాలయం దర్శనం కోసం ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రను ఏర్పాటు చేసిందని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసు 2025 ఆగస్టు 3వ తేదిన ఉదయం 5 గంటలకు హుజురాబాద్ నుండి బయలుదేరుతుందని, భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించే అద్భుతమైన అవకాశాన్ని టిఎస్ఆర్టీసీ కల్పిస్తోందని ఈ సందర్భంగా డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక యాత్రకు సంబంధించిన టికెట్ ధరలు పెద్దలకు రూ. 900, పిల్లలకు రూ. 500 అని, భక్తులు ఈ ఆధ్యాత్మిక యాత్ర గురించి మరింత సమాచారం తెలుసుకోవడానికి లేదా టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి కింద ఇచ్చిన నంబర్లను 9959225924, 9704833971, 9866117385, 9247159535 సంప్రదించాలని, టిఎస్ఆర్టీసీ అందించే ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కోరారు.

# కార్మికుల హక్కుల సంరక్షణ కోసం దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధం

◆ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌అధ్యక్షుడు

యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



బొగ్గు గనుల పరిరక్షణ...కార్మికుల హక్కుల సంరక్షణ కోసం విశ్రాంతంగా, నిరంతరం పోరాడేది బిఎంఎస్ మాత్రమేనని, దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్ పనిచేస్తుందని తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ సాధించిన టర్నోవర్, వాస్తవ లాభాలను ప్రకటించి, ఇందులో 40శాతం వాటాను జాప్యం లేకుండా కార్మికులకు ప్రకటించి త్వరగా చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌లో జరిగిన కుంభకోణాలపై న్యాయపోరాటం చేస్తున్న బిఎంఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, దీర్ఘకాలికంగా పరిశ్రమలను పరిరక్షి ంచుటకు బిఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కర్రావుల మహేష్, మాదాసి రవీందర్, తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్రప్రసాద్, దొంతుల కుమారస్వామి, నూతి శ్రీమన్నారాయణ, ఎల్లావుల కోటయ్య, సల్ల వేణు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

◗ కిటకిటలాడిన ఆలయాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



యైటింక్లయిన్‌కాలనీలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. నాగుల పంచమి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు వేకువజాము నుంచే కాలనీలోని శివాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి, హనుమాన్ ఆలయ ప్రాంగణాల్లోని నాగేశ్వరున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పాము పుట్టలో పాలు పోస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీసుకున్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో భాస్కర్

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండలం లోని పోత్కాపల్లి ,గుంపుల గ్రామాలలో ఎరువుల దుకాణాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, డీలర్స్ ఎరువుల అమ్మకాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు రైతులకు ఇవ్వాలి అన్నారు రైతులకు రషీద్ ఇవ్వడం, రికార్డ్స్ సరిగా మెయింటైన్ చేయాలి అని ఆదేశించారు నిబంధనలు ఉల్లంఘిస్తే ఎరువుల దుకాణాల పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అని అన్నారు మండలం లో ప్రస్తుతం 210 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి అని, ప్రతి రోజు యూరియా స్టాక్ మండలానికి వస్తుంది అని రైతులకి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. రైతులు ప్రస్తుతం వారి అవసర నిమిత్తం డోస్ ల వారిగా ఎరువులు తీసుకోవాలని సూచించారు పంట మొదటి దశ లో బసలు డోస్ గా యూరియా వేసుకొని, తదుపరి నత్రజని దోసు లను ద్రవ రూప ఎరువులైన



" నానో యూరియా" పిచికారి చేసుకోవాలి అన్నారు. నానో యూరియా ద్వారా పంట కి అవసరం అయిన నత్రజని పూర్తి గా అందుతుంది అని తెలిపారు.

## ఓదెలలో కుబేర చిత్రంలో నా కొడుకా కవర్ సాంగ్ చిత్రీకరణ

ఓదెల ప్రభాతవార్త



తిరుమల ప్రొడక్షన్స్ శ్రీరాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా లోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కుబేర సినిమా నా కొడుకా కవర్ సాంగ్ కు క్లాప్ కొట్టి పాట చిత్రీకరణ ప్రారంభించినా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అలాగే ఓదెల మండల కేంద్రంలో దుకాణం సెంటర్లో పాట చిత్రీకరణ పాటలో నటుడు కడవేర్గుల రమేష్ అమాయక బిచ్చగాడిగా నదుస్తున్నాడు ఈ సందర్భంగా శ్రీరాముల శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు నిమిషాల ఈ పాటకు చివర గా కరీంనగర్లో డంపింగ్ యార్డ్ , చెత్త కుప్పలో షూటింగ్ చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రీకరణలో డి ఒ పి తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పివైఎల్ రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త



ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రమేష్ ఎన్నికయ్యారు. పివైఎల్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో పివైఎల్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఇందులో నూతన అధ్యక్షులుగా ఎన్‌వి రాకేష్, ప్రధాన కార్యదర్శిగా పెద్దింటి రామకృష్ణ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన పివైఎల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్ ఎన్నికయ్యారు. పివైఎల్ రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రమేష్ ఎన్నిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో సుందిళ్లలో ఉచిత మెడికల్ క్యాంప్

గోదావరిఖని, ప్రభాతవార్త

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామం సుందిళ్లలో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపను నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌కు సుమారు 200 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు జ్వరం, జలుబు, బిపి, షుగర్, చర్మ వ్యాధులు, కంటి సమస్యలు తదితర పరీ క్షలు చేసి, మందులను అందజేశారు. వర్షాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సి న జాగ్రత్త చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం ఆంజనేయ ప్రసాద్, ఎసిఎంఓ డాక్టర్ అంబిక, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ, డాక్టర్ ప్రశాంత్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులకు షూస్ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని చంద్రబాబు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులకు, గోదా వరిఖని కళ్యాణ్ నగర్‌లోని హాలీవుడ్ షూస్ నిర్వాహకులు షేక్ జాన్ మహమ్మద్, తాజ్ సహకారంతో వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ హాజరై షూస్ అందజేశారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కిరణ్ కుమార్, అధ్యాపకులు రామలక్ష్మి , స్వప్నతో పాటు బొల్లం మధు, షేక్ జాన్ మహ మ్మద్, టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.


## కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యలపై ప్రజలు నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవొచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు లివిజిటింగ్ సమయంలోలి సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండికి లేఖ

గోదావరిఖని, ప్రభాతవార్త




సింగరేణి సిఅండ్ ఎండి ఎన్.బలరాంకు రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టి యుసి సెక్రటరీ జన రల్ జనక్ ప్రసాద్ మంగళ వారం లేఖ పంపారు. సింగరేణిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలు తక్షణం ప్రకటించాలని, అలాగే 35శాతం లాభాల్లో వాటాను కార్మికులకు ప్రకటించి, చెల్లించే తేదీని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. బదిలీ వర్కర్లు 190/240 మస్టర్లను పూర్తి చేసిన వారికి జనరల్ అసిస్టెంట్ పదోన్నతులు వెంటనే ఇవ్వాలని కోరారు. 2025 మే 12న విడుదలైన ఎన్‌సిడబ్ల్యూఎ బదిలీ పాలసీని రద్దు చేయాలని, ఈ విధానాన్ని యూనియన్లతో సమగ్రంగా చర్చించి మళ్లీ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు గతంలో లాగా నెలకు ఒకసారి నిర్వహించాలని, కార్మికుల యూనిఫాంలకు అవసరమైన నాణ్యమైన మెటీరియల్, స్టిచింగ్ ఖర్చులను, కోల్ ఇండియా లాగా అందించాలని, ఈ అంశాలన్నింటినీ అనుకూలంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# హైదరాబాద్ రీజియన్ ఖో ఖో పోటీలు ప్రారంభం

పాల్గొన్న తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక కేరళ రాష్ట్రాల విద్యార్థులు

ఈనెల 31న ముగింపు

**చొప్పదండి ప్రభాతవార్త,** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో 33వ హైదరాబాద్ రీజియన్ ఖో ఖో పోటీలు ప్రారంభమైనవి. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక కేరళ రాష్ట్రాల నుండి నవోదయ విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు. దకిణ భారతదేశంలోని 77 జవహర్ నవోదయ విద్యాలయాలు పాల్గొంటున్నాయి. దాదాపు 529 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటున్నారు ఈ పోటీలు ముఖ్యంగా అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాలురు ,బాలికలకు నిర్వహించబడును.ఈ పోటీలు ఈనెల 31 తో ముగుస్తాయి ఈ పోటీలను ఈ.నరేష్ కోకో ఉమెన్స్ టీం వరల్డ్ కప్ కోచ్ ప్రారంభించారు. ఆయన విద్యార్థుల ఉద్దేశించి ఆటలు చాలా ముఖ్యమని చదువుతోపాటు ఆటల్లో కూడా మంచి ప్రావీణ్యం పొంది భవిష్యత్తులో తమ యొక్క ఆశయాలను నెరవేర్చుకోవచ్చని తెలిపారు. ఆయన కూడా రెసిడెన్షియల్ స్కూల్లో చదివి ప్రాథమిక స్థాయి నుంచి కోచ్ స్థాయి వరకు ఎదిగానని చెప్పారు.ఈ కార్యక్రమంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి



ప్రిన్సిపల్ పీ మంగతాయారు కరీంనగర్ కోకో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాలన్నీ తెలంగాణ కోకో అసోసియేషన్ రిఫరిష్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్య ప్రకాష్ పీఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ పి ఈ టి లు శ్రీ వేణుగోపాల్ శ్రీమతి రాధిక ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక కేరళ రాష్ట్రాల నుండి టీచర్స్ వచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి

జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్



**మల్యాల, ప్రభాతవార్త** కోతుల బెడద ప్రకృతి వైపరీత్యాలనుండి తట్టుకునే ఏకైక పంట ఫామ్ ఆయిల్ తోటలు మాత్రమేనని, రైతులు పామ్ ఆయిల్ పంట వైపు దృష్టి సారించి అధిక దిగుబడులతో అధిక లాభాలు గడించాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు, మంగళవారం మల్యాల మండలంలో జరిగిన ఆయిల్ ఫామ్ సాగు పై రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు పై ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని మూడు నుండి నాలుగు ఎకరాల భూమి ఉన్న రైతు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని, నాలుగు సంవత్సరాల అనంతరం ప్రతినెల దిగుబడి ఇస్తూ రైతులకు అధిక లాభ దాయకంగా ఉంటుందని వివరించారు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుపై అందిస్తున్న సబ్సిడీ ప్రోత్సాహకాలను వివరించారు, అనంతరం పలువురి ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించి పలువురు రైతులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ , ఏ ఈ ఓ కారుణ్య కుమార్ పాల్గొన్నారు

## ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**మల్యాల, ప్రభాతవార్త** ఫర్టిలైజర్ డీలర్లు తమ వద్దకు వచ్చిన రైతులకు అధిక ధరలకు ఎరువులను అమ్ముతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ హెచ్చరించారు, మంగళవారం ఆయన మల్యాల మండల కేంద్రంలోని డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయా షాపులలో లైసెన్స్,బిల్లుల నమోదు ,స్టాక్, అమ్మకం రిజిస్టర్, నిల్వలను ఆయన పరిశీలించారు, ప్రతి డీలర్ తమ వద్ద స్టాక్ రిజిస్టర్ నిలువల బోర్డును ఏర్పాటు చేయాలని రైతులకు అధిక ధరలకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ,ఎరువులను బ్లాక్ చేసి కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని వ్యవసాయాధికారి హెచ్చరించారు, తప్పనిసరిగా ఈ పోస్ట్ ద్వారానే అమ్మకాలు జరపాలని అన్నారు, ఆయనతోపాటు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ పాల్గొన్నారు



## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్ లో కల్యాణ లక్ష్మి శ్రీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ తో పాటు నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు తెలిపారు ఈ సమావేశానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరవుతున్నారని తెలిపారు మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లబ్ధిదారులకు సమాచారాన్ని అందించి సమావేశానికి తీసుకొని రావాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు గత ప్రభుత్వ ఆయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అర్హులైన వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు

## నవోదయ దరఖాస్తు గడువు ఆగస్టు 13 కు పెంపు

చొప్పదండి ప్రభాతవార్త,

దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా నిలుస్తున్న చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువును ఆగస్టు 13 వరకు విద్యాలయ సమితి తొలగించినట్లు నవోదయ ప్రిన్సిపల్ మంగతాయారు తెలిపారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ అడ్మిషన్లు 2026 27 విద్యా సంవత్సరంలో భర్తీ చేస్తామని తెలిపారు ఈ విద్యా సంవత్సరం విద్యాలయ సంస్థ ముందస్తుగా ప్రవేశపరీక్షను నిర్వహిస్తుందని తెలిపారు

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, మ్యాడంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ శివ ప్రసాద నాగదేవత ఆలయంలోనాగ పంచమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి నాగదేవత కు పాలు సమర్పించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు ఎదలాపురం భూపతి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు, అంతేకాకుండా మండల వ్యాప్తంగా మహిళలు పాము పుట్ట ల వద్ద నాగదేవతకు పాలు పోసి పూజలు నిర్వహించారు,




## గ్రంథాలయం సమీపంలో వెలిసిన పుట్టకు భక్తుల పూజలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని గ్రంథాలయం సమీపంలో వేపచెట్టు ముందు వెలసిన పాము పుట్టకు భక్తులు నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు కొబ్బరికాయలు పసుపు కుంకుమలు లతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు పుట్టలో పాలు పోసి భక్తిని చాటుకున్నారు ఈ ప్రాంతంలో సాక్షాత్తు ఎల్లమ్మ వెలిసిందని పలువురు భావించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు

## శ్రీకృష్ణవేణి పాఠశాలలో వర్షాకాల దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో వర్షాకాల దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వర్షాకాల ప్రాముఖ్యతను వివరించారు గాలి ఎంత అవసరమో మీరు కూడా అవసరమని పేర్కొన్నారు నీటిని వృధా చేయవద్దని విద్యార్థులకు సూచించారు ప్రతి నీటి చుక్క ఎంతో విలువతో కూడుకున్నదని అవగాహన పరిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాంబరాజు పాఠశాల ఇన్చార్జి శంబయ్య పలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దంపతులకు ఘనసన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దంపతులు గుర్రం నీరజ బొమ్మిరెడ్డి లను పాకాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు రాజకీయ రంగంలో వారు గతంలో అందించిన ఉత్తమ సేవలను కొనియాడుతూ పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రామచందర్ వారిని ఘనంగా సన్మానించి పూల మొక్క బహుకరించారు ఈ కార్యక్రమంలో నరసింహ చారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

## చందుర్తి ఎస్ఐ రమేష్

చందుర్తి జులై 29 ప్రభాత వార్త:

గ్రామాల్లోని యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చందుర్తి ఎస్సై జిల్లేల రమేష్ పిలుపునిచ్చారు, చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్( మీకోసం పోలీస్) కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలన్నారు, సైబర్ మోసాలు, గంజాయి, నకిలీ విత్తనాలు,డయల్ 100, సీఈఐఆర్ వినియోగం, సీసీ కెమెరాల ప్రాముఖ్యత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు



ప్రశాంతంగా జరుగుటకు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రంగ స్వామి, గణేష్, సమీ, బాలయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ఇళ్లకు నిధులు మంజూరు

ప్రభాతవార్త కోనరావుపేట



నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు దశలవారీగా నిధులు విడుదల చేస్తున్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో 51 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 31 ఇల్లు నిర్మిస్తున్నారని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు.లబ్ధిదారుల ఇంటి నిర్మాణంలో వారికీ కావలసిన ఇసుక,ఇటుక,మట్టి,సిమెంట్, ఐరన్ వంటి ఇంటి నిర్మాణానికి అవసరం అయ్యే వాటి వినియోగం కోసం వారిని అడిగి తెలుసు కున్నారు.ఇంటి నిర్మాణంలో లబ్ధిదారులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వారి దృష్టికి తీసుకరావాలని వారు కోరారు.నిమ్మపల్లి గ్రామంలో 51మంది లబ్ధిదారులు ఉండగా,31 మంది లబ్ధిదారుల బేస్ మెంట్ వరకు నిర్మాణాలు పూర్తి కాగా నిమ్మపల్లిలో సుమారు 10 మంది లబ్ధిదారులకు 1 లక్ష రూపాయలు వారు ఖాతాలలో డబ్బులు జామయ్యాయి. కేసీఆర్ 9ఏళ్ళ పాలనలో గ్రామాల్లోని పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణంలో దశల వారిగా లబ్ధిదారులకు నిధులు విడుదల కావడం పట్ల లబ్ధిదారులు సంతోషంగా ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ల కు వారు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్యాల మనోజ్ కుమార్,దర్ర రవి,కర్ర రాజేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ అజీమ్ పాషా,ఖాశెట్టి నాగరాజు,పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు మోనిక సత్యం అవుదుత శ్రీధర్,బందెలసదానందం, మాట్ల.డేవిడ్, నాగండ్ల భూమేష్,మల్యాల సాగర్, గుంటి సంజీవ్ లు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి

### మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం

చందుర్తి జులై 29 ప్రభాతవార్త:



గ్రామాల్లోని రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో చందుర్తి మండలం ఆసిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన వ్యవసాయంలో డిజిటల్ రైతు అవగాహన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు,ఈ సంద ర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలకు వివిధ పంట పొలాలలో వాడవలసిన ఎరువులపై అవగాహన కల్పించారు, అలాగే ఈ ప్రాంతంలో ప్రధాన పంటలు వరి,ప్రత్తి సాగు లో వచ్చే తెగుళ్లకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు చేపట్టాల్సి న సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. ఏ సమయంలో ఏ ఎరువులను, మందులను వాడాలో వివరించారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేక చొరవ చూపుతుందని ప్రతి రైతు అవగాహన తో కూడిన వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక లాభాలను పొందవచ్చని అన్నారు.గ్రామాలలో ఉన్న రైతుసోదరులు ఒక గ్రూప్ గా ఏర్పడి ఒకరికి ఒకరు వ్యవసాయ సాంకేతికపరమైన విషయాలను చర్చించుకోవాలని దానివల్ల అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు కమిటీ డైరెక్టర్,శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారిని అనూష,ఏఈఓ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి మహేష్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

### -పాలు పోసి పూజలు చేసిన మహిళలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో మహిళలు, చిన్నారులు మంగళవారం భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల పంచమినిపురస్కరించుకొని ఆలయాల ప్రాంగణంలో గల నాగ దేవత పుట్టలో పాలు పోసేందుకు మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం పుట్టలోపాలు పోసి నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత,ప్రజాప్రతినిధులు, మహిళలు, మండల కేంద్రంలోని గండి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గల పుట్టలో పాలు పోసి నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.నాగుల పంచమి సందర్భంగా ఆలయాల్లో సందడి నెలకొంది.

## పోలీస్ స్టేషన్ ముందు కూలిన చెట్టు

### తప్పిన పెను ప్రమాదం

ప్రభాతవార్త కోనరావుపేట



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఉన్న ఓ పెద్ద చెట్టు మంగళవారం ఆకస్మాత్తుగా కూలిపోయింది. సంఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో చెట్టును తొలగింపజేశారు. ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం



ఘనంగా జరిగాయి. నాగుల పంచమి సందర్భంగా పట్టణంలోని ఆలయాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచే మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకున్నారు. భీమేశ్వర ఆలయంలోని పాము పుట్టలో పాలు పోసి పేలాలు నైవేద్యంగా పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా క్యూలైన్లు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

భక్తుల సందడి నెలకొంది. పంచమి సందర్భంగా పూజారులు ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాల్లో పౌర్ణమి వాతావరణం అలరిసింది.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

### -నాగదేవతల పుట్టల వద్ద భక్తుల రద్దీ

కోనరావుపేట, ప్రభాతవార్త:

మంగళవారం కోనరావుపేట మండలంలో నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఉదయం నుంచే మహిళలు, బాలికలు సాంప్రదాయ దుస్తుల్లో ఆలయాలను సందర్శించి నాగదేవత పుట్టల వద్ద పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ కల్యాణం, సర్వసౌభాగ్యం కోసం మొక్కులు చెల్లించుకున్నారు.నిజామాబాద్ ఎల్లమ్మ దేవాలయం వద్దతో పాటు మండలంలోని పలు గ్రామాల నాగదేవాలయాల్లో



# బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు: కలెక్టర్

మంథని రూరల్ ప్రభాతవార్త

బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాత శిశు ఆసుపత్రి, గోపాల్ పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గద్దెలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో వార్డులను క్షుణ్ణంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు సకాలంలో విధులకు హాజరు





కావాలని, ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు వివరాలను బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను గర్భిణీ మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. గద్దెలపల్లి ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించి ఏ.ఎం.సి ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని, ఎన్ .సి .డి స్క్రీనింగ్, ఎక్స్ రే .టి.బి. ముక్త్ భారత్ మరియు ఆరోగ్య మహిళ తదితర వాటిపై ఆరా తీశారు. ఓ.పీ సేవలు పెంచాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో. శశికళ, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ.ఈ.పి.ఆర్. అనుదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## కార్మికుల హక్కుల కోసం రాజిలేని పోరాటాలు నిర్వహించాలి



మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో మంథని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ మున్సిపల్ కార్మికుడు వడ్లకొండ రాజయ్య జండా ఆవిష్కరణ చేశారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నారని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజులేని పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజి లేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రావణపల్లి వెంకటస్వామి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ పాల్గొనగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్యలు, సహార్థ సందేశం ఇవ్వగా మున్సిపల్ కార్మికులు గడి పెల్లి మల్లేష్, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 31న మంథని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషను

మంథని రూరల్ ప్రభాతవార్త

2025 2026 విద్యా సంవత్సరమునకు గాను, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న కాళేశ్వరం జోన్ లోని మంథని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలల యందు ఈ నెల 31న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎం.పి.సి, బి.పి.సి గ్రూపులలో మిగిలిన ఖాళీలను బాలురచే భర్తీ చేయుటకు గాను, స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లుగా ప్రిన్సిపాల్ ఊటూరి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు మంథని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలలో దరఖాస్తు సమర్పించిన వారు కూడా ఈ స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కాగలరని ఆయన తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, 31.07.2025 తేదిన ఉదయం అర్హతలను తెలియజేసే అన్ని సర్టిఫికెట్లతో 9:00 గంటలకు తమకు అడ్మిషన్ కావాల్సిన జూనియర్ కళాశాల నందు హాజరు కాగలని ఆయన వివరించారు. ఉదయం 9.00 గంటల నుండి 1.00 గంట వరకు తమ దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేస్తారని, 2.00 గంటల తర్వాత, మెరిట్ లిస్టు ప్రకటించి, వెంటనే, కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అడ్మిషన్లన్నీ రిజర్వేషన్ ప్రకారం పదవ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన కేటాయించబడతాయని ఆయన సూచించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకునే బాలురు కింది అర్హతలు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్చి, 2025 నిర్వహించిన పరీక్షలలో ఒకే ప్రయత్నంలో పదవ ఉత్తీర్ణులై ఉండాలి. విద్యార్థులు స్వంత జిల్లా ఉమ్మడి జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలి. 10వ తరగతిలో తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలల్లో



దరఖాస్తు చేసుకోవచ్చు. పదవ తరగతి మార్కుల మెమోతో పాటు అవసరమైన సర్టిఫికెట్లన్నీ, కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో సంవత్సరానికి రూ. 2,00,000/ మరియు గ్రామీణ ప్రాంతంలో రూ. 1,50,000/ మించకూడదు. ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని, తేదీ 01.01.2025 న లేదా అంతకుముందు తేదీలో తహశీల్దార్ జారీ చేయాలి. విద్యార్థుల వయస్సు తేదీ : 31.08.2025 నాటికి 17 సంవత్సరాలు మించకూడదు. మరియు శీది విద్యార్థులందరికీ ఒక సంవత్సరం సడలింపు ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

## వైభవంగా నాగుల పంచమి వేడుకలు



మంథని రూరల్ ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సంతాన నాగేంద్ర స్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలను భక్తులు మంగళవారం వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు , అర్చనలు చేశారు. రాహు కేతు కుజదోష నివారణ పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌతం శశికళ సత్యనారాయణ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ సూచనలు రైతులు తప్పక పాటించాలి

ముత్తారం, ప్రభాతవార్త.

ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో మండలంలోని వరి, పత్తి పంటలు వేసిన రైతులు వ్యవసాయ శాఖ సూచనలు తప్పక పాటించాలని మండల వ్యవసాయాధికారి జె.అనూష అన్నారు. మండలంలోని వరి, పత్తి పంటల రైతులను మంగళవారం మండల వ్యవసాయాధికారి కలిసి సూచనలు చేశారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత వరకు త్వరగా తీసివేయాలని, ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని రైతులు పచ్చి రొట్ట పంటలను భూమిలో కలియదుని దమ్ము చేసుకోవచ్చని తెలిపారు. నీటి ముంపునకు గురైన నారు మడులు, పొలాల నుంచి మురుగునీటిని వెంటనే తీసివేయాలని, ఇప్పటి వరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి, వరి పంటను నేరుగా విద్దే పద్ధతిలో సిఫార్సు చేసిన నీరు, కలుపు యాజమాన్య పద్ధతులను ఉపయోగించుకొని స్వల్పకాలిక వరి రకాలను విత్తుకోవడానికి ఇది అనుకూలమైన సమయమన్నారు. ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన పత్తిలో వడల తెగులు ఆశించేందుకు వీలుందని, దీనికి గాను వడల తెగులు సోనిక



మొక్కల మొదలు తడిచేలా మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును తీలర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కలు మొదలు చుట్టూ పోయాలని, అలాగే పంట తర్వాత కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులు అయిన మల్టీ కే (13:0:45) లేదా 10 గ్రాముల యూనియన్ లీడర్ నీటిని కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలని సూచించారు.

## రైతులకు రశీదులు తప్పనిసరి ఇవ్వాలి

ముత్తారం, ప్రభాతవార్త.

ఫర్టిలైజర్ షాపుల యాజమానులు ప్రతి కొనుగోలుపై రైతుకు రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలని రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి కిరణ్ డిమాండ్ చేశారు. మండలంలోని పలు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపులలో సందర్శించి, రైతులకు రశీదుపై అవగాహన కల్పించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు దగ్గరుండి రశీదును యాజమానుల ద్వారా ఇప్పించారు. ఇప్ప టికే మండల వ్యవసాయాధికారి పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించారని, పాటించాల్సిన నియమ, నిబంధనలు షాపు యాజమానులకు సూచించారని తెలుసుకున్నారు. వ్యవసాయాధికారి సూచించిన విధంగా అధికారులు సూచనలు పాటిస్తున్నారని, కొందరు సూచనలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తు న్నారని ఫోన్ ద్వారా జిల్లా, మండల వ్యవసాయాధికారులకు తెలిపారు. సూచనలు పాటించని షాపు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు రైతు సంక్షేమ సేవా సంఘం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తూ కలెక్టర్, కమిషనర్‌కు తెలియజేస్తూ రైతులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తామన్నారు.

## ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన రిసోర్స్ పర్సన్స్ బృందం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని లక్కారం జడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలోని మచ్చుపేట, సర్వారం, లక్కారం, కాజిపల్లి, శుక్రవారంపేట, మైదంబండ, పోతారం, హరిపురం, కేశనపల్లి, దరియాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఓఆర్ పిఎం షేక్ ఆధ్వర్యంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ బృందం మంగళవారం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరీక్షించారు. ఎఫ్ఎల్ఎన్ తరగతులను పరిశీలించారు. విద్యార్థులు 100శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సంపత్ రెడ్డి, సమద్, రవి, ప్రభాకర్ రెడ్డి, కిరణ్, దేవేందర రెడ్డి, ఎంఇఓ ఎన్.హరిప్రసాద్, కాంప్లెక్స్ హెచ్ఎంలు సుహాసినీ, పద్మాదేవి, రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పారుపల్లి మల్లన్న గుట్ట వద్ద గల నాగ దేవత వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాము పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో గల ఆలయాల ఆవరణలో ఉన్న పాము పుట్టల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా ఆలయాలు, నాగదేవతల వద్ద భక్తులతో కిటకిటలాడాయి.

# వాట్సప్ మెసేజ్‌కు స్పందించిన గ్రామస్తులు

## ◆ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.2.07 లక్షల విరాళాలు

ధర్మపురి, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాద బాధితుడికి సాయం అందిద్దామని వాట్సప్ గ్రూపులో పెట్టిన ఓ మెసేజ్ కు గ్రామస్తులందరూ స్పందించి బాధిత కుటుంబానికి రూ.2.07 లక్షలు విరాళాలు అందించి అండగా నిలిచారు. వివరాలిలా ఉన్నాయి. దమ్మన్నపేట గ్రామానికి చెందిన దూడ సత్తయ్య గ్రామపం చాయతీ కార్మికుడిగా పనిచేస్తూ భార్య ఇద్దరు కూతుళ్లను పోషిస్తున్నాడు. గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన భార్య శైలజ మృతిచెందగా తనకు, తన చిన్న కూతురుకు తీవ్ర గాయాలు అయినాయి. బాధిత కుటుంబానికి సాయం అందించాలనే ఉద్దేశంతో దమ్మన్నపేట గ్రామానికి చెందిన అల్లకొండ భూమేష్ అనే యువకుడు గత నెల మన ఊరు దమ్మన్నపేట వాట్సాప్



గ్రూప్ లో మెసేజ్ చేసి సాయం అందించాలని కోరాడు. వాట్సప్ మెసేజ్ కు స్పందించిన గ్రామస్తులు రూ. 2.07 లక్షలు సాయం అందించారు. వాటిలో సత్తయ్య కూతుళ్ళ పేరుతో బ్యాంకు లో రూ.2 లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయించగా డిపాజిట్ బాండ్లతో పాటు రూ. 7 వేల నగదును స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ మంగళవారం గ్రామ స్తులతో కలిసి పంపిణీ చేశారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

ధర్మపురి, ప్రభాతవార్త



చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు ఏదైనా కొంత సాయం అందించాలని భావించిన ఓ వ్యక్తి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 20 వేల విలువ గల సౌండ్ సిస్టన్ని బహుకరించారు. బొంబాయిలో నివాసముంటున్న ధర్మపురికి చెందిన మధు మహాదేవ్ తమ తల్లిదండ్రులు మధు కాశమ్మ, సాంబయ్యల జ్ఞాపకార్థం రూ.20 వేల విలువగల సౌండ్ సిస్టాన్ని కొనుగోలు చేసి మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా మహాదేవ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల నర్సింహ మూర్తి, గొల్లపెల్లి గణేష్, కవిత, రమేష్ తదితరులున్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం




కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చిల్వాకోడుర్ లో ఈత, ఖర్జూర మొక్కలు నాటారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ధర్మపురి ఆధ్వర్యం లో చిల్వాకోడూరు గౌడ సంఘం కి చెందిన 4 ఎకరాల భూమిలో 6 వేల ఈత, ఖర్జూర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ జమీల్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడాలని వాటిని కాపాడుకోవటం వల్ల ఆర్థిక లబ్ది పొందుతారని గౌడ సంఘం సభ్యులకు సూచించారు. ఈత, ఖర్జూర మొక్కలు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఏ పి వో వేణు, రాజేందర్ టి ఏ, ఎఫ్ ఏ పాషా, గౌడ సొసైటీ అధ్యక్షుడు శ్రీ తాండ్ర చెన్నయ్య, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ మంత్రి మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ జగిత్యాల ఆర్‌టిఓ కార్యాలయాన్ని సందర్శించారు. తన వాహనంపై ఉన్న హైపోతికేషన్ క్లియరెన్స్‌కు సంబంధించిన పత్రాలను జిల్లా రవాణా అధికారి బద్రు నాయక్ కి సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌టిఓ కార్యాలయ అధికారులు సంబంధిత ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసి, కేవలం రెండు నిమిషాల్లోనే అసలైన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్ సి)ను మాజీ మంత్రివర్యులకు అందజేశారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఓడి బియ్యం పూజలు చేసిన గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం నాగుల పంచమినీ పురస్కరించుకొని ఓడి బియ్యం తో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లినీ పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో యాసాడ మాసంలో పెద్ద సంఖ్యలో ఇంటికి ఓ బోనం తో మహిళలు బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవార్లకు మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారికి పోసిన ఓడి బియ్యం తో నైవేద్యం సమర్పించి తిరుగు వారం నిర్వహించారు. ఎల్లమ్మ తల్లికి ప్రసాదం సమర్పించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలుమంద శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్, కెక్కెర్ల శ్రీనివాస్, కొయ్యడ రమేష్, కరుణాకర్, మంద శివ, బత్తిని కృష్ణ, శ్రీనివాస్, తోపాటు గౌడ సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని అగ్గిమల్లలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. ఎస్ ఐ ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అగ్గిమల్లకు చెందిన సురకాని అనిత కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవగా అట్టి పనుల నిమిత్తం వెళ్ళింది. అనిత వాళ్ళ అమ్మ మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్ళింది. ఇదే అదునుగా గుర్తు తెలియని దొంగలు ఇంటికి వేసి ఉన్న తాళం పగుల గొట్టి చోరీకి పాల్పడ్డారు. సాయంత్రం వచ్చి చూసే సరికి తలుపులు తెరిచి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా చిందరవందరగా పడి ఉన్న వస్తువులను చూసి చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. ఇంటి నిర్మాణం కోసం తెచ్చి పెట్టుకున్న డబ్బులు బీరువాలో దాచుకున్న లక్ష రూపాయలు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సింగరేణి ఆర్జీ Iలో స్ట్రక్చర్ మీటింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1లో మంగళవారం స్ట్రక్చర్ మీటింగ్ జరిగింది. గుర్తింపు సంఘం ప్రతినిధులతో, వివిధ విభాగాల అధికారులతో జిఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, నాయకులు అరెల్లి పోషం, మహేష్, అశోక్, వెంకట రెడ్డి, సిద్ధమల్ల రాజు, మల్లిఖార్జున్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, అధికారులు చిలక శ్రీనివాస్, డి. రమేష్, ఆంజనేయులు, రమేష్, జితేందర్ సింగ్, ధనలక్షి ్మ బాయి, అంబికా, వసంత కుమార్, వేణు, హన్మంత రావు, ఫిరోజ్ ఖాన్ తదితరులున్నారు.




## క్రీడాకారిణిని అభినందించిన మాజీ ఎంపిటిసి లావణ్య జలపతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



హైదరాబాద్లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన చేకూరి మోక్షి తను లక్ష్మీపూర్ మాజీ ఎంపిటిసి గోవిందుల లావణ్య జలపతి అభినందించారు. ఈనెల 25వ తేదీన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో గొల్లపల్లి మండలం లక్షీ ్మపూర్ గ్రామానికి చెందిన మోక్షి త మెరుగైన ప్రతిభ కనబరిచి కాంస్య పథకం గెలుపొందారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ లావణ్య జలపతి అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిరుపేద కుటుంబానికి చెందిన మోక్షిత రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరచడం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన సదుపయాలు లేక వెనక బడుతున్నారని ప్రభుత్వం వసతులు కల్పిస్తే జాతీయస్థాయిలో రాణిస్తారని అన్నారు. మోక్షతకు శుభాకాంక్షలు తెలిపారు క్రీడాకారులకు ఉచిత శిక్షణ అందిస్తున్న కోచ్ మహేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అభినందించిన వారిలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ గువ్వ శ్రీనివాస్, డి వై ఎస్ ఓ రవికుమార్, బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి ,అసోసియేషన్ సభ్యులు రాజు రాజేందర్ సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారిని సోనియా లు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నాగుల పంచమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజ నిర్వహించారు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి ,శ్రీ వేణుగోపాల స్వామి ఆంజనేయస్వామి ఎల్లమ్మ తల్లి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



నాగుల పంచమి ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గురువప్ప స్వామి, మండలంలోని చిల్వకోడుర్ రామలింగేశ్వర స్వామి, లక్షీ ్మపూర్ ముక్తేశ్వర్ స్వామి, ఆలయాల లో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గురవప్ప స్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పుట్టలో పాలు పోసి నైవేద్యం సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు. లక్ష్మీపూర్ లోని ముక్తేశ్వరాలయంలో కొలువైన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. మంగళవారం నాగుల పంచమి కలిసి రావటం స్వామి వారికి ఇష్టమైన యోగ దినం కావటంతో సంతానం, వివాహం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వచ్చారు వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అర్చకులు సత్యచారి, గణేష్ శర్మ, నాగభూషణం లు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వేములవాడ తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవ కార్యక్రమం
- మొక్కలు నాటిన ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ



బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో.. పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌ల కేటాయింపు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని 7 ఇసుక రీచ్ ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు అనుమతులను మంజూరు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో డిస్ట్రిక్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాల నిమిత్తం ఊటూరు2, ఊటూరు1, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక పోతిరెడ్డిపల్లి రీచ్ లను కేటాయించినట్లు పేర్కొన్నారు. చేగుర్తి ఇసుక రీచ్ ను ప్రభుత్వ అవసరాలు, ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా మల్యాల, పెగడపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు రామడుగు మండలం మోతెలోని ఇసుక రీచ్ నుండి 15000 మెట్రిక్ టన్నుల ఇసుక తీసుకునేందుకు అనుమతించారు. ఈ సమావేశం లో ఆర్డీవో మహేశ్వర్, మైనింగ్ శాఖ ఏడి రాఘవ రెడ్డి, ఈఈ లు బలరామయ్య, రవీంద్ర కిషన్, జిల్లా ఇరిగేషన్ అధికారి జగన్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జియాలాజిస్ట్ ప్రసన్న కరణం, అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

నాగుల పంచమి సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయంలో భక్తులు మంగళవారం ఘనంగా నాగుల పంచమి వేడుకను నిర్వహించారు. నాగుల పంచమిని పురస్కరించుకొని దేవాలయంలో భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు దేవాలయ కమిటి నిర్వహించింది. భారీ సంఖ్యలో భక్తులు దేవాలయానికి వచ్చి పుట్టలో పాలు పోసి శంకరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే దంపతులు...**

నాగుల పంచమి సందర్భంగా కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయంలో హుజురాబాద్ శాసన సభ్యులు వాటి కౌశిక్ రెడ్డి ఆయన సతీమణి శాలిని రెడ్డిలు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టలో పాలు పోసి, శంకరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు....**

నాగుల పంచమి సందర్భంగా కొత్తపల్లి దేవాలయంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వొడితల ప్రణవ్ బాబు దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలను చల్లంగా చూడాలని శివుడని వేడుకున్నారు.



# మాతా శిశు ఆస్పత్రిలో ప్రసవమైన ఆరురోజులకే మహిళ మృతి

- ఆస్పత్రి వద్ద మృతురాలి బంధువులు ధర్నా
- బాలింత మృతికి కారణమైన డాక్టర్లు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త**

ప్రసవమైన ఆరు రోజులకే బాలింత మృతి చెందిన సంఘటన పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో చోటు చేసుకుంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తెనుగువాడకు చెందిన ఢిల్లీ హరీష్ భార్య మాతమ్మరి ఉమాదేవి గత 6 రోజుల క్రితం ప్రసవించి పాపకు జన్మనిచ్చింది. మంగళవారం ఉదయం 8 గంటల 50 నిమిషాల సమయంలో ఉమాదేవి బాత్రూంకు పోయి వచ్చిన తర్వాత తల తిరుగుతుందని డ్యూటీ డాక్టర్ కు చెప్పింది. దీంతో డాక్టర్ చెక్ చేసి బిపి ఎక్కువ ఉండడం, హార్ట్ సమస్య ఉందని చెప్పడంతో , తదుపరి చికిత్స కొరకు కరీంనగర్ సివిల్ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి ఆమె మృతి చెంది నట్లుగా



నిర్ధారించారు. ఉమా దేవి మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు ముందుగా పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం స్థానిక మసీదు వద్ద మృతదేహంతో ఆందోళన చేశారు. స్పందించిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్యను మృతురాలి బంధువుల దగ్గరికి పంపి మృతురాలి చావుకు కారణమైన డాక్టర్లపై కలెక్టర్ ఒక కమిటీ వేయమని, తనను తన ఇక్కడికి పంపించారని, వారిపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతోపాటు మృతురాలి కుటుంబానికి నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి ప్రభుత్వ డాక్టర్స్ నిరక్ష్యం వలన ఉమాదేవి మృతి చెందిందని మృతురాలి బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి ముందు మృతదేహంతో ధర్నా చేశారు. నిరక్ష్యం వహించిన డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయం చేసుకున్న సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై జె. లక్ష్మణరావు ఆస్పత్రి వద్దకు చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## ❖ వైద్యులు ఏ రోగి పట్ల కక్షపూరితంగా వ్యవహరించరు

- ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్

వైద్యులు ఏ రోగి పట్ల కక్షపూరితంగా వ్యవహరించరని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ అన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండాలని ప్రతి డాక్టర్ వారి ప్రాణాలను రక్షించాలని చూస్తారే తప్ప వారి ప్రాణాలను తీయాలని ఏ డాక్టర్ తప్పు చేయరని తెలిపారు. ఉమాదేవి జూలై 22 రాత్రి 9:45 గంటలకు తేలికపాటి నొప్పులతో ఆసుపత్రిలో చేరారని, జూలై 23న ఆపరేషన్ ద్వారా ఆడ శిశువుకు జన్మనిచ్చారని తెలిపారు. ఆపరేషన్ తర్వాత ఆరు రోజులకు ఉమాదేవికి ఇంజెక్షన్లు నిలిపివేసి, మాత్రలు మాత్రమే ఇచ్చారని చెప్పారు. అయితే, ఉమాదేవి పరిస్థితి క్షీణించి రక్తపోటు తగ్గడం, తిమ్మిర్లు, దురద వంటి లక్షణాలు కనిపించడంతో వెంటనే ఇంజెక్షన్ ఇచ్చి ఐసియుకు తరలించామని పేర్కొన్నారు. ఎనిమిది మంది వైద్యుల బృందం ఒక గంట పాటు ఆమెకు చికిత్స అందించినప్పటికీ, ఆమె ఊపిరితిత్తుల పనితీరు కేవలం 20 శాతం మాత్రమే ఉండటంతో పరిస్థితి విషమించినట్లు నిర్ధారించిన తర్వాత క్లిష్ట పరిస్థితి కారణంగా కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో



మరణించారని, అనంతరం అక్కడే పోస్ట్‌మార్టం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై వైద్యులు లేదా సిబ్బంది నిరక్ష్యం ఉన్నట్లు తేలితే సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా సినారె జయంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



తెలంగాణ కవి సాహితీవేత్త స్వర్గీయ శ్రీ నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల తెలంగాణ భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. కవితలు, పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, గజల్‌లు, వ్యాసాలు, సినిమా పాటలు రూపం ఏదైనా సినారె కలానికి తిరుగులేదు అన్నారు.కవి, సాహితీవేత్త, పరిశోధకుడు, అధ్యాపకుడు, సినీ గేయ రచయిత పాత్ర ఏదైనా సినారె ప్రతిభకు సాటిలేదు అన్నారు .ప్రపంచ సాహితీ లోకానికి మన తెలంగాణ గడ్డ అందించిన ఆణిముత్యం సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సినారె) అన్నారు. తన పాండిత్యంతో తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన సినారె తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ధృవతారల తన రచనలతో తెలుగు చలనచిత్ర రంగంలో సరికొత్త బాణీని సృష్టించిన అన్నారు. సినారె పాటల పూదోట జ్ఞానపీఠ్ అవార్డుతో పాటు ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు వారిని వరించినా, రాజ్యసభ ఎంపీతో పాటు ఎన్నో గొప్ప పదవులను వారు ఇవన్నీ సినారె సాహితీ సేవ ముందు దిగదుడుపే అన్నారు. జయంతి వేడుకల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమా , రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ అరుణ, ఏనుగు మనోహర్ రెడ్డి, నా స్కాప్ చైర్మన్ కొండూరి రవీందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి పేర్కొన్నారు. మండల అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ప్రధాని మన ప్రియతమ నాయకులునరేంద్ర మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలు బడుగు బలహీన సబ్బండ వర్గాలకు , ప్రతి గ్రామానికి అందేలా చూడాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధముగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వెంకటరెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజు, అజయ్ వర్మ,వెంకట్ రెడ్డి,మండల నాయకులు ఉన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

నాగుల చవితి పర్వదిన వేడుకలు మంగళవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితి పురస్కరించుకొని పలు గ్రామాలను మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టల వద్దకు వెళ్లి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

## గంజాయి చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్స్ కు ప్రోత్సాహకాలు,ప్రశంస పత్రాలు.

*.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త.*



.గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఇద్దరు కానిస్టేబుల్స్ నరేందర్,ప్రశాంత్ లకు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగా ప్రోత్సాహకాలు,ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా గంజాయి నిర్మూలన కోసం పని చేసిన కానిస్టేబుల్ లను ఎస్పీ అభినందించారు..

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతరంగా కొనసాగుతుంది

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ,జూలై 29 ప్రభాతవార్త :*



రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పోచంపల్లి మండల కేంద్రంలోనీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి మాట్లడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ,తాము దారిద్ర రేఖకు దిగువనున్న అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించి రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు . రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని, గతంలో భువనగిరి నియోజకవర్గంలోని 70,265 కార్డులు ఉండేవని కొత్తగా 6166 కార్డులు ఇచ్చామని తెలిపారు.రేషన్ కార్డ్ యూనిట్స్ 19164, నెంబర్ ఆడిషన్స్ 22034, మొత్తం యూనిట్స్ 41198 అని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.భూనాది కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా మిగిలిపోయిన కాలువలకు భూసేకరణ ఎంత త్వరగా చేస్తే అంత త్వరగా నిధులు అందించడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలనలో బాగంగా పేదలు, రైతులు,పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ



పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ....అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.రేషన్ కార్డు అనేది ఒక కల తదనగుణంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇంకను ఎవరైనా అప్లై చేసుకోతే మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలు, విద్యా బోధన పై నమ్మకం పెరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు

## పిసిసి అధ్యక్షులను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మహేష్ కుమార్ గౌడును మంగళవారము గంభీరావుపేట మండల కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం గాంధీ భవన్ లో నిర్వహించగా సమావేశానికి హాజరైన కాంగ్రెస్ శ్రేణులు పార్టీ సంస్థాగత అంశాలు, పార్టీ స్థితిగతులను పిసిసి అధ్యక్షులకు వినతి పత్రం ద్వారా అందజేశారు. వినతి పత్రాన్ని తెలంగాణ ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ లను కలిసి స్థానిక పార్టీ పరిస్థితిపై వివరించారు. కలిసిన వారిలో నర్మాల మాజీ సర్పంచ్ నిమ్మల తిరుపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ, దమ్మ శ్రీనివాస్ రెడ్డి, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, భూక్య మోహన్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

టీజీఎంపీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

మానకొండూర్, చెంజర్ల విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు...

మానకొండూర్, ప్రభాతవార్త:



విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. మానకొండూర్, చెంజర్ల, అల్గునూర్, పరిధి సెక్షన్ల విద్యుత్ సిబ్బందికీ ప్రమాదాల నివారణ, భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎండి వరుణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరూ ప్రాథమిక జాగ్రత్త లేకుండా పని చేయకూడదని సూచించారు. ఫీల్డ్ లో పనిచేస్తున్నప్పుడు సిబ్బంది తప్పనిసరిగా ఎర్త్ టెస్టర్ రాడ్డు లేకుండా పనిచేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ సిబ్బంది పరికరాలు అయినటువంటి ఎర్త్ రాడ్లు , గ్లౌజులు, హెల్మెట్ విధిగా ధరించి పనులు చేపట్టాలన్నారు. ఉద్యోగ వృత్తిరీత్యా ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సిబ్బందికి తెలిపారు. మిమ్మల్ని నమ్ముకొని మీ కుటుంబం మీ పైన ఆధారపడి ఉందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విద్యుత్ పట్ల నిరక్ష ్యం వహిస్తే పెను ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. ఇకపై ప్రమాద ప్రమాదరహిత విద్యుత్ సెక్షన్లుగా ఉండాలని సూచించారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగులకు మీకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని వెంటనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎస్ ఈ మేక రమేష్ బాబు , కరీంనగర్ రూరల్ డి ఈ తిరుపతి , అలుగునూరు ఏ డి ఈ గాజుల శ్రీనివాస్ , మానకొండూరు ఏఈ రాచమల్ల సత్యనారాయణ , అలుగునూర్ ఏఈ వీరాచారి , చెంజర్ల ఏఈ లక్షి ్మ మూర్తి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిష్కారం కానీ బాధితుల సమస్యలు

కార్యాలయంలో కనిపించని సిబ్బంది

తప్పు చేసిన ఉద్యోగులపై చర్యలు లేవు

మిస్టరీగానే మిగిలిన డీజిల్ కుంభకోణం

కనిపించని ఉద్యోగుల మూమెంట్ మినిస్టర్

జిల్లా కలెక్టర్ సత్యప్రసాదుకు ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్

అనుమల జయశ్రీ రఘు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపాలిటీలో ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పాటు కమిషనర్ తో పాటు సిబ్బంది ఎప్పుడు వస్తారు ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి ఉన్నదని మున్సిపల్ లో జరుగుతున్న పరిణామాలపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాదుకు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమల జయశ్రీ రఘు మంగళవారం ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీలో కమీషనర్, సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో తెలియని పరిస్థితి ఆఫీసులో మూమెంట్ రిజిష్టర్ ఉండదు. ఉన్న దాంట్లో వివరాలు వ్రాసేవారు లేరు. కమీషనర్ ఎప్పుడు వస్తారో తెలియదు. వచ్చిన ఆఫీసులో ఉన్నరో లేదో తెలియదు, ఎందుకంటే, కమీషనర్ వచ్చిన వెంటనే కారు బయటకు పంపించేసి చాంబర్ లో కూర్చోకుండా ఏదో ఒక్క సెక్షన్ లో కూర్చోని ఒక గంట, రెండు గంటలు కూర్చోని వచ్చిన ప్రజల సమస్యల గురించి తెలుసుకోకుండా, కనీసం వచ్చిన ప్రజలకు కమీషనర్ ఉన్నారన్న విషయం తెలియవద్దని చాంబర్కు తాళం తీయని రోజులు ఎన్నో ప్రజలు ఆఫీస్ చుట్టూ తిరుగుతూ బేజారవుతున్న పట్టించుకోని పరిస్థితి.నేను మీకుపైన వ్రాసిన అంశం కమీషనర్ గురించి సిసి.ఫుటేజ్ తెప్పించుకొని చూస్తే ప్రజల బాధ మీకు తెలుస్తుంది.కమీషనర్ కేవలం . అదికారులకు బాద్యతలు మారుస్తూ ఆర్డర్ ఇవ్వడం వారు ఎక్కడ పనిచేస్తున్నారో లేదా చూడకపోవటం. కొంత మంది ఉద్యోగులకు మా మేడమే మమ్మల్ని ఏమీ అనదు అంటూ ధైర్యంగా ఖాళీగా కూర్చుండి జీతం తీసుకుంటున్న వారిపై చర్యలు ఉండవు . ఈ కమిషనర్ డ్యూటీ జాయిన్ అయిన వెంటనే డీజిల్ బిల్ 16,00, 000 /రూ॥ గత కమీషనర్ దాన్ని చెల్లించాల్సి ఉండగా వారు చెల్లించకుండా వెళ్ళిపోతే దానిపైన ఎటువంటి విచారణ చేయకుండా బిల్లు చెల్లింపు చేయడం వల్ల ఈ రోజు ప్రజాధనం దాదాపు 8,00,000/ దుర్వినియోగం జరిగినట్లు కమీషనర్ గారే ఒప్పుకున్నారు. ఏ ఉద్యోగి అయితే గతంలో లేబర్ నియామకంలో నిదులు తీసుకున్నారని గతంలో కలెక్టర్ కు దరఖాస్తు ఇస్తే ఆడిషనల్ కలెక్టర్ గారు (స్థానిక సంస్థలు) విచారణ జరిపి చర్య తీసుకుంటామని నాకు లెటర్ పంపడం జరిగింది. అనేది

# 20 వేల మొక్కలు నాటి అరుదైన మైలురాయిని దాటిన సింగరేణి సిఅండ్ఎండి

విశ్వగురు ఫౌండేషన్ ద్వారా వరల్డ్ రికార్డు నమోదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరామ్ తాను ఆరేళ్ల క్రితం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింపుగా మంగళవారం నాడు తన పుట్టినరోజు సందర్భంగా మరో 225 మొక్కలు నాటి తానొక్కరే 20 వేల మొక్కలను నాటిన అర్కుదెన మైలురాయిని అధిగమించి ప్రపంచ రికార్డు సృష్టించారు. కొత్తగూడెం ఏరియాలో జీకే ఓపెన్ కాస్ట్కు సమీపంలో మంగళవారం ఆయన ఏక బిగిన 225 మొక్కలను స్వయంగా నాటి నీరు పోశారు. పర్యావరణకు మేలు చేసే ఈ అర్కుదెన సందర్భాన్ని అంతర్జాతీయ సంస్థ అయిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వీక్షి ంచారు. అనంతరం జరిగిన సభా వేదిక పైన సిఅండ్ఎండికి సర్టిఫికెట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందజేశారు. పర్యావరణ హితం కోరి 20 వేల మొక్కలను స్వయంగా నాటి వాటిని మినీ వనాలుగా పెంచడం ప్రపంచంలోనే ఒక అర్కుదెన రికార్డుగా భావిస్తూ ఈ వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య ఓలు రాంబాబు పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారుల్లో ఇలాంటి ఘనతను దక్కించుకున్నది సిఅండ్ఎండిని కొనియాడారు. ఈ సందర్భంగా సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం మాట్లాడుతూ చిన్నతనం నుంచి తనకు మొక్కలు నాటడంపై ఎక్కువ ఆసక్తి ఉండేదని, సింగరేణికి వచ్చాక ఒక రెండు ఎకరాల స్థలంలో మొక్కలు నాటాలని మొదట అనుకున్నప్పటికీ, ఆ తరువాత సంస్థ చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని సింగరేణిలోని అన్ని ఏరియాల్లోనూ తాను మొక్కలు నాటానని, 35 ప్రదేశాలలో తాను పెద్ద మొత్తంలో నాటిన మొక్కలు మినీ అడవులుగా రూపుదిద్దుకోవడం, అందులో పశుపక్షాదులు చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ క్రమంలో తాను ఈరోజు చేరుకున్న 20వేల మొక్కల అర్కుదెన రికార్డును తన తల్లిదండ్రులకు, సింగరేణి కార్మికులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. పర్యావరణం ప్రమాదంలో పడిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని, అది బాధ్యతగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాక్ ఫర్ వాటర్ సంస్థ హైదరాబాద్కు చెందిన పర్యావరణహిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతోపాటు సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాలకు పెంపుదలకు చేపట్టిన నీటి బిందువు జలసింధువు కార్యక్రమంలో 62 చెరువులు నిర్మించడం కూడా ఒక గొప్ప పర్యావరణహిత చర్యగా ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ, ఎల్వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతం పొట్రు, వివిధ విభాగాల జిఎంలు ఎస్డిఎం సుభానీ, షాలెం రాజు, సైదులు, నాయకులు జక్కుల గట్టయ్య, ఎండి.రజాక్, అధికారుల సంఘం నాయకులు నరసింహ రావు తదితరులున్నారు.

# పౌల్ట్రీ ఫాం యజమానుల నుండి టెండర్ల ఆహ్వానం

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 29, ప్రభాతవార్త:

జిల్లాలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు కోడిగ్రుడ్లు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లాల కులాల అభివృద్ధి అధికారి నర్సింహస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు రూ.10వేల నగదును జిల్లా ఎస్సిడెవలప్మెంట్ ఆఫీసర్ పేరు మీద డిడి తీయాలన్నారు. టెండర్.తెలంగాణ.గౌ.ఇన్ ద్వారా ఆన్లైన్లో పత్రాలు ఈఎండి లను నిర్ణిత గడువులోగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. .

# ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కె.జి.బి.వి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖి చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సెలబస్ను షెడ్యూల్ వారిగా పూర్తిచేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలన్నారు. అవసరమైన పరీక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీయాలని, నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల యొక్క పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు. వంటశాల, స్టోర్గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులు ఆహారాన్ని అందించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డిఈవో రవీందర్రెడ్డి, కె.జి.బి.వి ప్రిన్సిపల్, అంగన్వాడి టీచర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

పుట్టలో పాలు పోసి భక్తిని చాటుకున్న మహిళలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నాగుల పంచమి సందర్భంగా ఆలయాలు, పుట్టలవద్ద బారులు తీరిన మహిళలు పాలుపోసి మొక్కులు చెల్లించి నాగపంచమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు, రాయి రప్ప, చెట్టుచేమ, వాగువంక, నీరు నిప్పు ఇలా అన్నింటా దైవత్వాన్ని దర్శించే దివ్య సంస్కృతి మనదని పెద్దలు చెబుతుంటారు. అందులో భాగంగానే శ్రావణ మాసం లో ఐదవ రోజు జరుపుకునే రోజు సనాతన సాంప్రదాయం ప్రకారం పాము కూడా పరమాత్మ స్వరూపమే అని నాగుల పంచమికి విశిష్టత ఉన్నది. అందులో భాగంగానే ఉదయతపూర్వమే లేచి ఇంటిని అలంకరించి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి, ఇంట్లో పూజాది కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహిళలంతా కలిసి పుట్టల వద్దకు చేరుకొని నాగ పంచమిన మహిళలు పుట్టల్లో పాలుపోసి మా కుటుంబాలను చల్లగా చూడాలని పామును దేవతగా కొలుస్తూ వేడుకలను తెలుగురాష్ట్రల్లో ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాతమ్మ గుడి సమీపంలో, కాలేజీ, పోచమ్మ గుడి, గాజుల పోచమ్మ గుడి, మార్కండేయ దేవాలయం, ధర్మశాల ఆవరణలో, పుట్ట వద్ద మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని పుట్టలో పాలు పోసి పుట్ట వద్ద పేలాలు, బెల్లం, పుట్నాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. చిన్న పుట్ట కనిపించిన మహిళలు అక్కడికి చేరుకొని పసుపు, కుంకుమ, బుక, గులాలు చల్లి, అగర్బత్తిలు ముట్టించి పాలను పోసి ఎలాంటి సర్ప దోషం లేకుండా చల్లంగా చూడమని నాగుపాముకు పూజలు చేశారు. నాగులాపంచమి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తులు ఆలయాల్లో గోత్రనామాధులతో అర్చన చేయించుకుని భక్తితో పూజలు చేశారు. కార్యక్రమాల్లో శ్రీ లలితామాత ఆలయ ఫౌండరి ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి, పెద్ది అశ్విని, ఎన్నం మంజుల, రాజ్యలక్షి ్మ, చెట్ల జానకి, క్యారంగుల అరుణ, జిలపెల్లి శారద, మాదేశి శిరీష, పద్మారెడ్డి, పెండెం రజిత, జ్యోతి, వెంకటవ్వ, చింత రోజా, రోహిత, మాధురి, వనిత, స్వప్న, గాండ్ల మధురిమా, మచ్చ కవిత, బోరగళ్ల లావణ్య, దాసరి స్వాతి, భాగ్య, దీప, శైలజ, జల, లతాగుప్తా, లావణ్య, నాగజ్యోతి, గోపిరాణి, సాత్విక, విజయ, అరుణారెడ్డి, సామళ్ళ కవిత, మనీషా, మాధవి, శోభా, వనజ, అర్చన, తదితరులు పాలుపోసి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు.

# నంది కమాన్ రెడ్డి భవనంలో ఘనంగా సినారె జయంతి వేడుకలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అఖిల భారత రెడ్డి సంఘం భవనంలో సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ హాజరై వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా ఔన్నత్యాన్ని విశ్వంభరతో విశ్వవ్యాప్తం చేసారని, సాహితీవేత్త, తెలుగు భాషా వికాసానికి విశేష కృషి చేసిన ఆదర్శమూర్తి, తెలంగాణ జాతికి గర్వకారణమని, తెలుగు కవిత్వానికి కీర్తితోరణం కవి, రచయిత, విద్యావేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, తెలుగు సాహితీ దిగ్గజం స్వర్గీయ సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘం వేములవాడ కన్వీనర్ వెంకట్ రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, బీజేపీ నాయకులు ఏరెడ్డి రాజిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, తీపిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.....